Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Catering
హోలిక, హోసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహాగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 179 విశాఖపట్నం, 27 ఏప్రిల్ 2024 శనివారం E-mail : vspnews@gmail.com,పేజీలు : 8 వెల : రూ.2.00

'వీవీప్యాట్ల'పై సుప్రీం తీర్పు.. విపక్షాలకు గట్టి చెంపదెబ్బ : మోదీ

పట్నా: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో 100 శాతం వీవీప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. ఈ తీర్పును ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వాగతించారు. ఈనందర్భంగా విపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశ ప్రజలకు వారు క్షమాపణలు చెప్పాలని అన్నారు.

బిహార్‌లోని అరారియాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని.. సుప్రీం తీర్పుపై స్పందించారు. "ఈ రోజు ప్రజాస్వామ్యానికి గొప్ప రోజు. మన ప్రజాస్వామ్య విలువలను, ఎన్నికల ప్రక్రియను యావత్ ప్రపంచం కొనియాడుతోంది. కానీ విపక్షాలు మాత్రం తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాటిని కించపరుస్తున్నాయి. ఈవీఎంలపై అనుమానాలు రేకెత్తేలా ప్రతిపక్ష కూటమిలోని ప్రతీ నేత నిరంతరం అసత్య ఆరోపణలు చేస్తున్నారు. అలాంటివారికి సుప్రీం తీర్పుతో గట్టి చెంపదెబ్బ తగిలింది. బ్యాలెట్ బాక్సులను దొంచుకోవాలని కలలు కంటున్న వారి కుట్రలను భగ్నం చేసింది. ఇది ప్రజాస్వామ్యానికి

(మిగతా 2లో)

విజ్ఞాన ప్రపంచంలో ఏయూకు ప్రత్యేక స్థానం ఉంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): విజ్ఞాన ప్రపంచంలో అంధ్రవిశ్వవిద్యాలయానికి ప్రత్యేక స్థానం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఏయూ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏయూ పరిపాలనా భవనం వద్దనున్న వ్యవస్థాపక ఉపకులపతి కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సెనేట్ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్యులు, విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ యువతను నిరంతరం ఉన్నతంగా తీర్చిదిద్దడానికి, వారి జీవితాలను మలచే ప్రక్రియలో వర్సిటీ పనిచేస్తోందన్నారు. గతంలో పనిచేసిన ఉపకుల పతులు అందించిన ప్రమాణాలు, విలువలను నేటికీ కొనసాగిస్తున్నామన్నారు. ఏయూ ప్రస్తుతం నేడు అనేక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు కలిగి ఉండే విధంగా ప్రయాణం సాగిందన్నారు. విద్యార్థుల సమగ్ర వికాసం కలిగించే విద్యను ఇక్కడ అందిస్తున్నామన్నారు. ఏయూకు ప్రతీ విద్యార్థి ప్రధానమని, నేడు ఏయూలో 59 దేశాలకు చెందిన విద్యార్థులు విదేశీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. స్టార్టప్, ఇంక్యుబేషన్ తదితర అంశాలలో ప్రతీ విద్యార్థికి అవకాశం కల్పిస్తామన్నారు.

మాజీ వీసీ ఆచార్య బీల సత్యనారాయణ మాట్లాడుతూ ఏయూ నేడు నూతన చరిత్రను లిఖించిందన్నారు. ఇంజనీరింగ్‌తో పాటి పదుతూ సైన్స్, ఆర్ట్స్, న్యాయ, ఫార్మశి విద్యార్థులు ఉద్యోగాలను సాధించడం సంతోషాన్నిస్తోందన్నారు. మాజీ వీసీ ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు మాట్లాడుతూ విద్య, పరిశోధన, ఆవిష్కరణ రంగాలలో ఏయూ నేడు దేశంలోనే అత్యుత్తమంగా నిలుస్తోందన్నారు. మాజీ వీసీ ఆచార్య వి.బాల మోహన్ దాస్ మాట్లాడుతూ

(మిగతా 2లో)

ఐదు సంక్రాంతులొచ్చాయి.. జాబ్ క్యాలెండర్ ఏది?: వైఎస్ షర్మిల

తిరుపూరు: ప్రత్యేక హోదా ఎంత ముఖ్యమో సీఎం జగన్‌కు తెలియదా? అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. కృష్ణా జిల్లా తిరువూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. "ప్రత్యేక హోదా వస్తే ఎన్ని ఉద్యోగాలు వస్తాయో తెలియదా? ఐదేళ్లయింది దాని ఊసే లేదు. మన బిడ్డల భవిష్యత్తుపై జగన్ ఆలోచించట్లేదు. మూడు రాజధానులన్నారు.. ఒక్కటి లేకుండా చేశారు. రాష్ట్రానికి రాజధాని ఏదంటే చెప్పలేని పరిస్థితిని తీసుకొచ్చారు. మీ చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధంతో సరైన వ్యక్తిని గెలిపించాలి. ప్రజలు వైకాపాను నమ్మితే నట్టేట ముంచారు.

జగన్ పాలనలో రైతులంతా అప్పుల పాలయ్యారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అన్నారు.. ఏమైంది? ఒక్క ఏడాదైనా రైతుల కోసం రూ.3 వేల కోట్లు పక్కన పెట్టారా? పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న పరిస్థితి లేదు. సంక్రాంతి వచ్చిన పుడల్లా జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైంది? ఐదు

(మిగతా 2లో)

జగన్ బ్యాండేజీ సంగతి డాక్టర్లు చూసుకుంటారు: మంత్రి బొత్స

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): విమర్శలు చేసేటప్పుడు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల సంయమనం పాటించాలని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆమె ఒక పార్టీలో ఉన్నారని, దాని ప్రకారం మాట్లాడుతున్నారన్నారు. విశాఖలో ఆయన పీడియాతో మాట్లాడుతూ.. తమపై ఆధారపడే ప్రభుత్వం కేంద్రంలో రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. "ఆమె ఇటీవల పరకు సీఎం జగన్‌కు చెల్లి.. ఇప్పుడు ప్రత్యర్థి పార్టీకి నాయకురాలు. ఇక చెల్లి, అన్న.. అనుబంధాలు ఎక్కడ ఉంటాయి?" అని బొత్స వ్యాఖ్యానించారు. తలకు పెట్టిన బ్యాండేజీ తీసేయాలంటూ జగన్‌కు.. వివేకా కుమార్తె సునీత ఇచ్చిన సలహాపైనా బొత్స స్పందించారు. బ్యాండేజీ ఉంచాలా.. తీసేయాలా.. అనేది డాక్టర్లు చూసుకుంటారని వ్యాఖ్యానించారు.

నాకు ప్రాణహాని ఉంది : జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వి.వి(జేడీ) లక్ష్మీనారాయణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): తనకు ప్రాణహాని వుందని విశాఖ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసారు సీబిఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ. విశాఖలో తనను అంతమొందించేందుకు కుట్ర జరుగుతోందంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం విశాఖ నార్త్ నియోజవర్గం నుంచి జై భారత్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా జేడీ వేసిన ఈ ఫిర్యాదుతో ఒక్కసారిగా అందరిలో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

జెడీ లక్ష్మీ నారాయణ సీబిఐ జాయింట్ డైరెక్టర్‌గా పలు హై ప్రొఫైల్ కేసులను డీల్ చేసారు. సత్యం రామలింగరాజు కేసు నుంచి గాలి జనార్దన్ రెడ్డి అక్రమ మైనింగ్ వ్యవహారం, ముఖ్యమంత్రి పై

(మిగతా 2లో)

విశాఖ లో బ్రాహ్మణ భవన్ ఏర్పాటు కు కృషి చేస్తాం: వంగలపూడి గణేష్

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): విశాఖ నగర అభివృద్ధి జరగాలంటే టీడీపి , జనసేన ఉమ్మడి బిజెపి అభ్యర్థి విష్ణు కుమార్ రాజు ఎమ్మెల్యే గా విజయం సాధించాలని వంగపూరి గణేష్ అభిప్రాయ పడ్డారు. తెలుగు దేశం పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ గా నియమితులైన గణేష్ కూటమి అభ్యర్థుల విజయం కోసం విస్తృత ప్రచారం చేస్తున్నారు. దీనిలో భాగంగా విశాఖ ఉత్తర నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి విష్ణు కుమార్ రాజు ను మర్యాద పూర్వకంగా కలిశారు. విష్ణుకుమార్ రాజు వంగూరి గణేష్ అభినందనలు తెలియజేస్తూ బ్రాహ్మణ కుటుంబాల ఆశీస్సులు అందించాలి అని కోరారు. విశాఖ లో బ్రాహ్మణ భవన్ ఏర్పాటు కు కృషి చేస్తానన్నారు. బ్రాహ్మణు లందరికీ నా తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

పార్టీ ముఖ్య నేతలతో సీఎం వైఎస్ జగన్ సమావేశం

ఏపీలో సీఎం జగన్ మేనిఫెస్టోపై ఫోకస్ పెట్టారు. పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీలు ప్రచారంలో జోరుమీద ఉన్నాయి. అయితే జగన్ ఇప్పటికే మేమంతా సిద్ధం అంటూ దాదాపు 21 రోజుల పాటు దాదాపు 60కి పైగా నియోజకవర్గాల్లో ప్రచారాన్ని ముగించారు. మరో బైత్రయాత్రకు సిద్ధమవుతున్న తరుణంలో మేనిఫెస్టోపై ఫోకస్ పెట్టారు. ఏప్రిల్ 27, శనివారం ఉదయం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈరోజు పార్టీ ముఖ్యనేతలతో కలిసి సూచనలు, సలహాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. వాటిపై

(మిగతా 2లో)

టీడీపీకి యనమల కృష్ణుడు గుడ్ బై..?

ఏపీలో ఎన్నికల వేళ కాకినాడ జిల్లాలో టీడీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా తుని రాజకీయాల్లో కీలకంగా ఉన్న సీనియర్ నేత యనమల కృష్ణుడు ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఇవాళ రేపట్లో వైసీపీలో చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అన్న యనమల రామకృష్ణుడుతో విభేదాల నేపథ్యంలో అయన టీడీపీకి గుడ్ బై చెప్పేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెండుసార్లు తునిలో టీడీపి టికెట్ పై పోటి చేసి ఓడిపోయిన ఆయన.. మూడోసారి టికెట్ ఇవ్వకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

(మిగతా 2లో)



శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం

కాంచీపురం, తమిళనాడు

2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్‌లపై అవగాహన సదస్సు

వేదిక : శ్రీ శంకరమఠం, ద్వారకానగర్, విశాఖపట్నం

తేది : 28-04-2024 ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు

కోర్సులు : బి.ఇ/బి.టెక్ (ఫుల్‌టైమ్)

బి.ఇ. కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్, బి.ఇ సివిల్ ఇంజనీరింగ్, బి.ఇ. ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, బి.ఇ. ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, బి.ఇ. మెకానికల్ ఇంజనీరింగ్, బి.ఇ. మెకాట్రానిక్స్ ఇంజనీరింగ్.

బి.టెక్ ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ & మెకానికల్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, త్రీడి ప్రింటింగ్, ఎలక్ట్రిక్ వెహికల్స్, రోబోటిక్స్, సెన్సార్ టెక్నాలజీలలో హానర్స్/మైనర్ డిగ్రీ విద్య

విద్యార్హత : ఇంటర్మీడిట్/తత్ సమాన విద్యార్హత.

గమనిక : శ్రీ కంచికామకోటి పుటిక స్థానం వారి సారథ్యంలో శ్రీ చంద్రశేఖర విశ్వ మహా విద్యాలయం ఉపకులపతి (వైస్ ఛాన్సలర్) డాక్టర్ జి.శ్రీనివాస్‌గారు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు గల సందేహాలను నివృత్తి చేస్తారు. ఎంసెట్‌తో సంబంధం లేకుండా నేరుగా ఇంజనీరింగ్‌లో అడ్మిషన్ పొందాలనుకునేవారు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.

వివరములకు శ్రీ యామిజాల నరసింహామూర్తి
చీఫ్ కో-ఆర్డినేటర్ మొబైల్ : 9912626900

(మొదటి పేజీ తరువాయిలు)

'వీవీప్యాట్ల'పై సుప్రీం తీర్పు.. విపక్షాలకు గట్టి చెంపదెబ్బ : మోదీ

దక్కిన విజయం" అని మోదీ తెలిపారు.

ఎన్నికల కౌంటింగ్ సమయంలో మొత్తం వీవీ ప్యాట్ స్లిప్‌లను లెక్కించాలని, లేదా పేపర్ బ్యాలెట్ ఓటింగ్‌ను తిరిగి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం తిరస్కరించింది. ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడటం.. అనవసర అనుమానాలకు దారి తీస్తుందని ఈనందర్భంగా ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న వేళ ఈ తీర్పు ప్రాధాన్యం సంతరించుకుంది.

విజ్ఞాన ప్రపంచంలో ఏయూకు ప్రత్యేక స్థానం ఉంది

అత్యంత సుందరమైన వర్సిటీగా ఏయూ నిలుస్తుందన్నారు. పూర్వవిద్యార్థుల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ కుమార్ రాజ మాట్లాడుతూ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.

అంతర్జాతీయ మేధో హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏయూ నూతనంగా పీజీ డిప్లమా ఇన్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ కోర్సును ప్రారంభించారు. కోర్సుకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఈ సంవత్సరం అత్యధిక పేటెంట్‌లు సాధించిన ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, డాక్టర్ వై.రవి కిరణ్, ఆచార్య సి.ఎస్.వి సత్యనారాయణ రెడ్డిలను సత్కరించారు. కార్యక్రమంలో ఐపీఆర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం పాల్గొన్నారు. ఐపీఆర్ క్విజ్ విజేతలను ప్రకటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్‌లు, అధికారులు, ఆచార్యులు, విద్యార్థులు, పరిశోధకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఐదు సంక్రాంతులొచ్చాయి.. జాబ్ క్యాలెండర్ ఏదీ?: వైఎస్ షర్మిల

సంక్రాంతులొచ్చాయి.. జాబ్ క్యాలెండర్ మాత్రం రాలేదు. ఐదేళ్ల ఉద్యోగాలు ఇవ్వకుండా ఇప్పుడు మేల్కొంటారా? కుంభకర్ణుడైనా 6 నెలలకు లేస్తారు.. జగన్ ప్రభుత్వం ఎందుకు మేల్కొనలేదు? ఎన్నికలు దగ్గరపడుతుంటే ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతున్నారు. ఇప్పుడు సిద్ధమంటూ వస్తున్నారెందుకు? ఓడిపోవడానికి సిద్ధమేమో. సంపూర్ణ మద్యపాన నిషేధ మన్నారు.. కానీ సర్కారే అమ్ముతోంది. నాసిరకం మద్యం తాగి కిడ్నీలు పాడైపాయి చనిపోతున్నారు" అని షర్మిల విమర్శించారు.

నాకు ప్రాణహాని ఉంది : జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వి.వి.(జేడీ) లక్ష్మీనారాయణ

సీబీఐ, ఈడీ కేసుల వరకు అనేక కేసులను డీల్ చేయడంతో లక్ష్మీ నారాయణ తెలుగు రాష్ట్రాల్లో పవర్‌ఫుల్ పొలిస్ ఆఫీసర్‌గా పేరు సంపాదించుకున్నారు. అనంతరం యూపీ కేడర్ ఐపిఎస్‌కు రాజీనామా చేసిన లక్ష్మీ నారాయణ 2019లో రాజకీయ ప్రవేశం చేసి జనసేన నుంచి విశాఖ లోక్ సభకు పోటీ చేసి 2 లక్షల 88 వేలు ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలబడ్డారు. అనంతరం జనసేనకు రాజీనామా చేసి తాజాగా జైభారత్ పార్టీ అధ్యక్షుడి హోదాలో విశాఖ నార్త్ నియోజకవర్గ అభ్యర్థిగా బరిలోకి దిగి ప్రచారం చేస్తున్నారు.

గాలి జనార్దన్ రెడ్డి అనుచరుల పనేనా?

అయితే విశాఖ సీపీ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ కి చేసిన ఫిర్యాదులో జేడీ లక్ష్మీ నారాయణ కొన్ని ఆధారాలను సమర్పించారు. గతంలో తాను డీల్ చేసిన కేసుకు సంబంధించి గాలి జనార్దన్ రెడ్డి అనుచరుల నుంచి తనకు ఈ థ్రెట్ ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గాలి జనార్దన్ రెడ్డి అనుచరులు కొందరు విశాఖలో ఉన్నారని, వాళ్ళు తన కార్యకలాపాలపై దృష్టి సారించి తనను హత్య చేయడానికి సిద్ధం అయ్యారని, ఆ మేరకు రెక్కీ కూడా నిర్వహించారని తనకు అనుమానం ఉన్నట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు. ప్రస్తుతం పోలీస్ విచారణపై అందరిలో ఆసక్తి నెలకొంది.

పార్టీ ముఖ్య నేతలతో సీఎం వైఎస్ జగన్ సమావేశం

సీనియర్ నాయకుల అభిప్రాయాలను సేకరించి తుదిమెరుగులు దిద్దుతున్నట్లు సమాచారం. ఇలా సమావేశం అనంతరం రూపొందుకున్న హామీలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి లక్ష్యాలను మేనిఫెస్టోగా తయారు చేసి ప్రజలకు తెలియజేయనున్నారు. గతంలో కంటే మెరుగైన విధంగా మేనిఫెస్టో రూపొందిస్తున్నట్లు సమాచారం.

2019-2024 మధ్య పొందిన లబ్ధిని మరింత పెంచేలా కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే గతంలో లాగానే మహిళలకు, యువతకు, రైతులకు ఇలా అన్ని వర్గాల వారికి గతంలో కంటే మరింత ఎక్కువ మేలు జరిగేలా రూపొందించనున్నట్లు సమాచారం. బడుగు బలహీన వర్గాలకు మరింత సంక్షేమం అందించడమే లక్ష్యంలా కనిపిస్తోంది. అయితే మొన్నటి ప్రచారంలో కూడా తాను అమలు చేయలేని హామీలను మేనిఫెస్టోలో ఉంచనని స్పష్టం చేశారు సీఎం జగన్. తమ పరిధికిలోపడి చేయదగినవి, ప్రజా ప్రయోజనం కలిగే వాటిని మాత్రమే మేనిఫెస్టోలో ఉంచనున్నట్లు తెలిపారు. జగన్ చెప్పాడంటే చేస్తాడంటే అనే నినాదాన్ని కూడా గతంలో జరిగిన బహిరంగ సభల్లో చెప్పారు. మేనిఫెస్టోను ఒక పవిత్ర గ్రంథంలా భావిస్తున్నట్లు కూడా వివరించారు. ఏది ఏమైనా గత కొన్ని రోజులుగా మేనిఫెస్టో కోసం ఎదురు చూస్తున్న వారికి గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ఇప్పటికే టీడీపీ సూపర్ 6 పేరుతో అధికారంలోకి వస్తే చేసే సంక్షేమ పథకాలను గురించి ప్రజా గళం సభలో వివరించారు. అయితే వైసీపీ మేనిఫెస్టో ఇందుకు భిన్నంగా ఉంటుందా.. లేక గతంలో లాగానే ఉంటుందా అన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనుంది.

టీడీపీకి యనమల కృష్ణుడు గుడ్ బై .. ?

వైసీపీకి పట్టున్న కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో మంత్రి దాడిశెట్టి రాజాకూ, యనమల రామకృష్ణుడు కుటుంబానికీ మధ్య ఎప్పటి నుంచో వార్ ఉంది. ఈ నేపథ్యంలో గత రెండు ఎన్నికల్లో యనమల కుటుంబం నుంచి వైసీపీ నేత దాడిశెట్టి రాజా మీద పోటీ చేసిన యనమల రామకృష్ణుడు సోదరుడు కృష్ణుడు ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలో ఎన్నికల వేళ యనమల కుటుంబంలో విభేదాలు తారా స్థాయికి చేరాయి. ఈసారి కృష్ణుడికి కాకుండా తన కుమార్తె దివ్యకు యనమల రామకృష్ణుడు తుని టికెట్ ఇప్పించుకున్నారు.

దీంతో ఆగ్రహంగా ఉన్న యనమల కృష్ణుడిని నేరుగా చంద్రబాబే పిలిపించి మాట్లాడారు. అయినా ఆయన వెనక్కి తగ్గలేదు. తొలుత దివ్యకు సహకరించేందుకు సిద్ధమన్న కృష్ణుడు.. ఆ తర్వాత అన్న రామకృష్ణుడు తనను పిలిపించి మాట్లాడలేదని అలిగి దూరంగా ఉండిపోతున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ నేత దాడిశెట్టి రాజాతో టచ్ లోకి వెళ్లారు. వైసీపీ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో టీడీపీని వీడుతున్నట్లు ఇవాళ ప్రకటించారు. త్వరలో ఆయన వైసీపీ తీర్థం పుచ్చుకోనున్నారు.

బ్రాహ్మణ సంక్షేమమే ధ్యేయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): బ్రాహ్మణులందరూ ఐక్యతగా ఉంటే తమ హక్కులను సాధించుకోవచ్చని తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి విశాఖపట్నం పార్లమెంట్ కన్వీనర్ వంగూరి గణేశ్ అన్నారు. శుక్రవారం ఆయన్ను ఆయన కార్యాలయంలో పలువురు అభినందించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో బ్రాహ్మణులకు పెద్దపీట వేశారని అలాగే సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేసిందని అన్నారు. బ్రాహ్మణుల అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, తెలుగుదేశం పార్టీ, కూటముల అభ్యర్థులు గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు వంగూరి గణేష్ ను దుశ్శాలువతో కప్పి సత్కరించారు. విశాఖపట్నం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కూటముల, తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల కోసం అవిశ్రాంతంగా పర్యటించి గెలుపు కోసం కృషి చేస్తానని వంగూరి గణేష్ ఈ సందర్భంగా తెలియజేశారు.

ఎన్నికల ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ లో ల్యాండ్ లైన్ నెంబర్లు

విజయనగరం: ఎన్నికల ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ లో ల్యాండ్ లైన్ 08922-797120, 08922-797124 నెంబర్ల ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి తెలిపారు. ఈ నెంబర్లకు ఫోన్ చేసి మోడల్ కోడ్ ఉల్లంఘన పై ఫిర్యాదులు చేయవచ్చని,, ఎన్నికల సమాచారాన్ని పొందవచ్చున్నారు.

అదే విధంగా ఎన్నికల ఫిర్యాదులను ప్రజా యాప్ సి విజల్ ద్వారా కూడా స్వీకరిస్తున్నామని, ఈ యాప్ కోసం ఆండ్రాయిడ్ ఫోన్ లో కెమెరా ఆప్షన్ ఉండాలని, ఫోటోలు, ఆడియో, వీడియో లను, మోడల్ కోడ్ ఉల్లంఘన లైవ్ రిపోర్టింగ్ ను ఈ యాప్ ద్వారా పంపవచ్చునని తెలిపారు. ముందుగా రిజిస్టర్ చేసిన ఫోటో లు, వీడియో లు ఈ యాప్ లో అనుమతించబడవని స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో క్షేత్ర స్థాయిలో విచారించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫిర్యాదు దారు వారి పేరు, ఫోన్ నెంబర్ రాయవచ్చు నని, లేకపోయినా ఫిర్యాదును స్వీకరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుల కోసం 24/7 పని చేసే 1950 టోల్ ఫ్రీ నెంబర్ పని చేస్తుందని తెలిపారు.

విశాఖ లోక్‌సభ స్థానానికి 33 నామినేషన్లకు ఆమోదం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా విశాఖపట్టణం పార్లమెంటు స్థానానికి దాఖలైన మొత్తం 39 నామినేషన్లలో 33 పత్రాలకు పార్లమెంటు నియోజకవర్గ ఆర్.వో., జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ఆమోదం తెలిపారు. అర్హత లేని ఐదు నామినేషన్ పత్రాలను నిబంధన లను అనుసరించి తిరస్కరించారు. ఒక దానిపై విచారణకు ఆదేశించారు. పార్లమెం టు నియోజకవర్గ సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ, పోలీసు పరిశీలకులు అమిత్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో ఆర్.వో., జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో శుక్రవారం నామినేషన్ల పరి శీలన ప్రక్రియను నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ ప్రక్రియలో ఒక్క నామినేషన పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకున్నారు.

అఫిడివిట్ పత్రంలో నంతకం చేయని కారణంగా స్వతంత్ర అభ్యర్థి మెహబూబ్ సుభాన్ నామినేషన్ను తిరస్కరిస్తున్నట్లు ఆర్.వో. ప్రకటించారు. ఫార్మెట్ ప్రకారం దరఖాస్తు సమర్పించ లేనందున స్వతంత్ర అభ్యర్థి వియ్యపు గంగరాజు నామినేషన్, జై భీంరావు భారత్ పార్టీ అభ్యర్థిని నక్క నమ్మిగ్రేస్ నామినేషన్లను తిరస్కరిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తెదేపా, వైకాపా ప్రధాన అభ్యర్థులకు ప్రత్యామ్నాయంగా (Substituteగా) వేసిన మతుకుమిల్లి తేజస్విని, బొత్స అనూషల నామినేషన్లను తిరస్కరిస్తున్నట్లు ఆర్.వో. స్పష్టం చేశారు.

ఇదిలా ఉండగా బ్లూ ఇండియా పార్టీ తరపున మురాల అరుణశ్రీ, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి దేవర శంకర్ వేసిన నామినేషన్లలో ఫాం-ఎ, ఫాం-బి పత్రాలు సరిగ్గా లేని కారణంగా ప్రపోజల్స్ సంతకాలను పరిగణనలోకి తీసుకొని స్వతంత్ర అభ్యర్థులుగా గుర్తించి ఆర్.వో. ఆమోదం తెలిపారు.

స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పట్టపగలు రాజా రమేష్ పత్రాల్లో ప్రపోజర్స్ సంతకాలన్నీ ఒకేలా ఉండటంతో ఆర్.వో. అభ్యంతరం వ్యక్తం చేసి సంబంధిత అభ్యర్థిని వివరణ కోరారు. సంతృప్తి చెందని ఆర్.వో. సంబంధిత సంతకాల ధృవీకరణపై విచారణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): గాయత్రి విద్యా పరిషత్ కాలేజ్ ఫర్ డిగ్రీ మరియు పీజీ కోర్స్ (ఆ) రీసెంట్ అడ్వాన్సుమెంట్ ఇన్ కమ్యూనికేషన్స్ దాటా ఎనాలిటిక్స్ అండ్ హైపర్ మెస్ యూజింగ్ ఏఐ టూల్స్ అనే అంశంపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రోగ్రాంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో ముగింపు సదస్సును నిర్వహించారు. ప్రొఫెసర్ ఇన్చార్జ్ డైరెక్టర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డాక్టర్ పి వి వినయ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని నిరంతర పరిశోధన ల ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. దీనిలో భాగంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రజని గారు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ పి ఏ నాగేశ్వరరావు గారు ప్రొఫెసర్ ఎస్ కృష్ణవేణి గారు, వివిధ విభాగాధిపతులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో తిరస్కరించబడ్డ నామినేషన్లు మూడు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం లోక్ సభకు పోటీ చేయుటకు 25 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా ఈరోజు నిర్వహించిన స్క్రూట్ని అనంతరం 22 నామినేషన్లు చెల్లుబాటు కాగా ముగ్గురి నామినేషన్లు తిరస్కరించబడ్డాయి.

స్క్రూట్ని లో తిరస్కరించబడిన నామినేషన్లు టీకెట్ వెంకట సత్యవతి అభ్యర్థిగా వైఎస్సార్సీపీ పార్టీ నుండి పోటీ చేసినందున మరియు ప్రధాన అభ్యర్థి అయిన బూడి ముత్యాల నాయుడు నామినేషన్ అంగీకరించినందున టీకెట్ వెంకట సత్యవతి నామినేషన్ పత్రములు తిరస్కరించడం అయినది ఏ ఆర్ శ్రీదేవి నల్లిట్యూట్ అభ్యర్థిగా బిజెపి పార్టీ నుండి పోటీ చేసినందున మరియు ప్రధాన అభ్యర్థి అయిన సీఎం రమేష్ నామినేషన్ అంగీకరించి నందున శ్రీదేవి నామినేషన్ పత్రములు తిరస్కరించడం అయినది. రమేష్ నాయుడు గొల్లవల్లి కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ పత్రాలు ఈ పార్టీ గుర్తింపు పొందిన పార్టీ కానందున ఇతనిని పదిమంది ప్రతిపాదకులు ప్రతిపాదించాలి కానీ ఈయన ఒక ప్రతిపాదకుని నామినేషన్ పత్రాలు దాఖలు చేసినందున ఇతని నామినేషన్ పత్రము తిరస్కరించబడినది..

మే 24 న డైట్ సెట్

భీమునిపట్నం, (విశాఖ సమాచారం): జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డైట్ సెట్) లో ప్రవేశాల కొరకు మే 24 న ప్రవేశ పరీక్ష నిర్వహించనుబనట్లు డైట్ ప్రిన్సిపాల్ ఎం జ్యోతి కుమారి తెలిపారు. స్థానికం గా శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆమె పేర్కొంటూ ప్రవేశ పరీక్ష నిర్వహణకు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష కుమార్ నోటిఫికేషన్ ను విడుదల చేసారని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష నిమిత్తం విద్యార్థులు ఏప్రిల్ 23 నుండి మే 8 వరకు నిర్ణిత రుసుము చెల్లించి ఆప్లైన్ లోదరఖాస్తు చేసుకోవాలని, మే 21 న హాల్ టికెట్లు ఆప్లైన్ లో పొందవచ్చు అని ఆమె విద్యార్థులకు సూచించారు. మే 30 న ఫలితాలు విడుదల అవుతాయని, జూన్ 6 నుండి 12 వరకు ఆప్లైన్ లో విద్యార్థులు ఆప్షన్స్ ఎంచుకోవచ్చు అని జూన్ 12 స్థానిక డైట్ లో కేటాయించిన కోర్సుల్లో ప్రవేశాలు ఉంటాయని ఆమె ఆ ప్రకటన లో స్పష్టం చేసారు.

పంచాంగం

శనివారం 27-04-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్రమాసం

తిథి : బ. తదియ ఉ. 06.30
నక్షత్రం : జ్యేష్ఠ రా. 02.55
వర్జ్యం : ఉ. 08.06 ల 09.44

84 వ వార్డులో సినీ నటుడు పృథ్వీరాజ్ ఎన్నికల ప్రచారం

అనకాపల్లి, (విశాఖ సమాచారం): 84 వ వార్డులో ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు ఆధ్వర్యంలో సిరసపల్లి గ్రామంలో ప్రముఖ చలనచిత్ర నటుడు పృథ్వీరాజ్ పాల్గొని ఉమ్మడి అనకాపల్లి అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థుల విజయం కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు జగన్ రెడ్డి నియంతృత్వ పాలన విముక్తి ఆంధ్రప్రదేశ్ కావాలంటే జనసేన అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ గ్లాస్ గుర్తుపై పోటీ చేస్తున్నారని బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారని మీ అమూల్యమైన రెండు ఓటు ముద్రలు గ్లాస్ గుర్తు కమలం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పృథ్వీరాజ్ నీలబాబు విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి టౌన్ లో 84వ వార్డ్ రమ్మురాము కాలనీలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్లాస్ గుర్తు కమలం గుర్తులను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి సత్యనారాయణ కొణతాల రత్నకుమారి రేబాక ఈశ్వర అప్పారావు సిరసపల్లి అడిబాబు బత్తుల శ్రీను ముప్పన గిరిజ తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

భీమునిపట్నం, (విశాఖ సమాచారం): ఇటీవల 10 వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులైన 50 మంది పేద విద్యార్థినులకు గురువారం ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. స్థానిక చిన్న బజారులో కలిగొట్లు స్విగ్ర శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం ను ఫౌండేషన్ అధ్యక్షులు కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 పాస్ అయిన పేద విద్యార్థినులకు ప్రతి ఏడాది ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని ఇది 8 వ శిక్షణ తరగతులు అని అన్నారు. విద్యార్థినులకు కంప్యూటర్ ప్రాథమిక అంశాలు, ఎం ఎస్ ఆఫీస్, ఎం ఎస్ వర్డ్, ఎం ఎస్ ఎక్సెల్, పవర్ పాయింట్, పిండోస్, ఇంటర్ నెట్ కాన్సెప్ట్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఇప్పటికే తమ ఫౌండేషన్ ద్వారా సుమారు 500 మంది శిక్షణ పొంది పలు సంస్థల్లో ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఆశక్తి గల పేద విద్యార్థినులు 9643222666 నంబర్ కు సంప్రదించాలని ఆయన కోరారు.

భీమిలి లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

భీమునిపట్నం, (విశాఖ సమాచారం): స్థానిక చిన్న బజారు బస్ స్టాప్ వద్ద శుక్రవారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటయింది. స్థానిక కలిగొట్ల స్విగ్ర శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటై చలివేంద్రం ను భీమిలి ఎసిఫ జ హరీష్ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేసవి లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఫౌండేషన్ సేవా దృక్పథం తో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు.కార్యక్రమం లో ఫౌండేషన్ అధ్యక్షులు కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 27-04-2024

దుబాయ్‌లో వర్షాలు

చిత్తిచ్చిన వేళ, గొత్తిచ్చిన వేళ' అని మనకొక సామెతుంది. 'కోడలు అడుగుపెట్టినవేళ' అని కూడా ఇంకొకటుంది. అందే, కొంతమంది ఇంటలో అడుగుపెడితే, మంచో చెడో కొన్ని సంఘటనలు తప్పకుండా జరుగుతాయని అర్థం. ఈ సామెతల వెనుక చాలా అనుభవము, పరిశీలన, చరిత్ర ఉన్నాయి. ఇవన్నీ నిజాలే. మన పల్లెటూరి సామెతలను మనం ఏమాత్రమూ నమ్మం. కానీ ఇంగ్లీష్ వాడొచ్చి, Coming events cast their shadows అంటే మాత్రం 'అబ్బా ఎంత బాగా చెప్పాడో తెల్లోడు?' అని తెగ మురిసిపోతాం. మన సారాయి అయినా సరే, తెల్లనీళ్ళలో ఉంటే దాని విలువ ఒక్కసారిగా మారిపోతుంది మరి !అలాంటిదే UAE లో ఏపరీక వర్షాలు వరదలు' అనే న్యూస్.ఏడాది మొత్తం ఎంత వర్షం పడుతుందో అంతకు ఒకటిన్నర రెట్ల వర్షం ఒక్క రోజులో అక్కడ పడింది. దుబాయ్ విమానాశ్రయమూ, సిటీ అన్ని నీళ్లలో మునిగిపోయాయి. ఇదంతా ఇప్పటిదాకా UAE చరిత్రలో లేదు.క్లౌడ్ సీడింగ్ చెయ్యడం వల్లే ఈ వర్షాలి కొందరంటే, ఉత్త క్లౌడ్ సీడింగ్ ఒక్కటే ఇంత పని చెయ్యలేదు, మారుతున్న వాతావరణం కూడా కారణమని మరికొందరి మాట ! ఇదంతా ఇలాగుంటే, దుబాయ్ లో హిందూదేవాలయం కట్టడం వల్లే ఈ వర్షాలు వరదలు వచ్చాయని కొందరు తురుక్కులు తెగ బాధపడిపోతున్నారని ఉవాచ.దానికి మనవాళ్ళు, 'ఇంకా మరిన్ని హిందూ దేవాలయాలు కట్టండి. నెలకొక వర్షం చొప్పున వర్షాలు పడి మిడిల్ ఈస్ట్ అంతా సస్యశ్యామలం అవుతుంది' అని సలహాలిస్తున్నారు.నిజమే కదా. మొన్న ఫిబ్రవరిలో అక్కడ హిందూదేవాలయం కట్టబడింది. దేవదేవా అక్కడ ప్రతిధ్వనిస్తున్నది. మరి వర్షాలు పడకుండా ఎలా ఉంటాయి? రెండు నెలలు తిరక్కుండా, ఆ దేశాల చరిత్రలనే కనీవినీ ఎరుగనంత వర్షం పడింది. దీన్నేమనాలి మరి ! ఈ మొత్తం వ్యవహారికి మన పురాణాలలో లింకుంది.సీతాస్వీకారంలో లంక నగరానికి వెళుతుండే సముద్రం అడ్డుగా ఉండని, దానిని ఎండగట్టడానికి అగ్నేయాస్త్రం ప్రయోగించటాయిడు శ్రీరామ చంద్రుడు. దానికి సముద్రుడు గగగడాడి, దేవదేరోధులు, ధర్మవిరోధులు ఉన్న వాయవ్యదిశగా దానిని ప్రయోగించమని సూచించి, లంకకు వెళ్ళడానికి దారినిచ్చాడు. మనకు వాయవ్యమంటే భూమికి మిడిల్ ఈస్ట్ అవుతుంది. శ్రీరాముని అగ్నేయాస్త్ర ప్రభావం చేత సొదీ ప్రాంతాలలో అంతా బెబ్బులి చేములా గర్జించి ఎడారిగా మారిపోయింది. ఇది పురాణవచనం. ఇదంతా రామాయణంలో రికార్డ్ కాబడి ఉంది.ఇన్ని వేల ఏళ్లకు మళ్ళీ మన దేవాలయం అక్కడ కట్టబడటం వల్ల మళ్ళీ ఆ ప్రాంతానికి శాపవిమోచనం కలిగి, శ్రీరాముని అగ్నేయాస్త్ర ప్రభావం గర్జించి, అక్కడ వర్షాలు పడుతున్నాయని మరికొందరి ఊహ. ఈ ఊహ చాలావరకూ సత్యానికి దగ్గరగానే ఉంది.అజ్ఞాతవాస సమయంలో పాండవులు ఎక్కడ దాక్కున్నారో తెలుసుకోవడానికి దుర్యోధనుడు ఒక ప్లాను వేస్తాడు. ధర్మరాజు సత్యాన్ని తప్పడు గనుక, అయన ఎక్కడుంటే అక్కడ నెలకు నాలుగు వానలు ఖచ్చితంగా పడతాయి గనుక, ఏ రాజ్యంలో (ఏ రాష్ట్రంలో) వర్షాలు సక్రమంగా పడుతూ, పంటలు బాగా పండుతూ, ప్రజలు సుఖసంతోషాలతో హాయిగా ఉన్నారో అక్కడ పాండవులు దాక్కున్నారని భావించాలని ఆయన సహచరులు ఆయనకు సలహా ఇస్తారు. ఇదీ నిజమే ! ఇదంతా లాజికల్ గానే ఉంటుంది.ఎక్కడ దేవాలయాలు, దేవతా విగ్రహాలు కూలగొట్టబడతాయో అక్కడ వర్షాలు పడవని, పంటలు పండవని, కరువు కాటకాలు తాండవిస్తాయని మన శాస్త్రాలు చెబుతున్నాయి. దీనికి నిదర్శనాలు ఎన్నో చరిత్రలో మనకు కనిపిస్తాయి. భారతదేశాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా 50 ఏళ్లపాటు పరిపాలించి, లెక్కలేనన్ని దేవాలయాలను కూలగొట్టిన ఔరంగజేబు, చివరకు తన సైన్యానికే కాదు, తన బాడీగార్డ్ కు కూడా నెలజీతాలు ఇవ్వలేని కటిక నిరుపేద పరిస్థితిలో చనిపోయాడు. అతను రాసిన చివరిలేఖలో ఇది స్పష్టంగా ఉంది.ఇప్పుడు మన కాంగ్రెస్ వాదులకు, లెఫ్టిస్ట్ లకు, నాస్తికులకు, హేతువాదులకు ఒక ధర్మసందేహం వస్తుంది.'ఇదంతా నిజమైతే, మరి హైదరాబాద్ లో నీటికరువు ఎందుకు రాబోతోంది? కొన్ని ప్రాంతాలలో ఇప్పటికే ఎందుకు వచ్చింది?'బెంగుళూరు లో బిందెకు నీటికి కొట్టుకునే పరిస్థితి ఎందుకు వచ్చింది. జపాంలా మాల్స్ కి వెళ్లి అక్కడ టాయిలెట్స్ లో స్నానాలు చేస్తున్నారు. ఇదంతా ఎవరి శాపం? ఏ అభ్రం ప్రభావం? చెప్పండి?' అని వారు అడుగుతారు.దానికి మన దగ్గర అన్సర్ రెడీ గా ఉంది.ఇదంతా కాంగ్రెసాభ్ర ప్రభావం. కమ్యూనిష్టాభ్ర ప్రభావం. బీజేపీతో ఏభెదించే పార్టీ అభ్రాల ప్రభావం.దేశాభివృద్ధిని ముఖ్యంగా చూడకుండా, సరిహద్దు రక్షణను ప్రధానంగా చూడకుండా, కులమతాలను రెచ్చగొట్టి, ఉచితపథకాలను అమలుచేస్తూ, దేశాన్ని ప్రాంతాల పరంగా చీల్చి, అప్పుల ఊబిలోకి నెట్టి, లా అండ్ ఆర్డర్ ను సీరుగార్చి, వ్యవస్థలన్నిటినీ నిర్వీర్యం చేసిన ఘనత ఈ ప్రభుత్వాలదే. అందుకే ఈ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలోనే సీటి కరువు వచ్చింది. అవి అల్లకల్లోలాలు అవుతున్నాయి.మరిప్రకృన, యోగి ఆదిత్యనాథ్ వంటి నిజమైన మహానీయులు పరిపాలిస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతూ, అప్పులరాష్ట్రం అనే బిరుదు నుండి బయటపడి, బడ్జెట్ సర్ ప్లస్ రాష్ట్రంగా మారి చెక్కుతుంది. ప్రపంచదేశాల మధ్యన 75 ఏళ్ళనుంచి నల్బలాపాలౌతున్న భారతదేశం, మోదీగారి రామరాజ్య పరిపాలనలో కేవలం 8 ఏళ్లలో ఊహించలేని అభివృద్ధిని సాధింది, అగ్రదేశాలతో సమానంగా గర్వంగా తల ఎత్తుకుని నిలబడే స్థితిలో నేడు ఉంది. ఇదే సమయంలో ఆమెధృవ్ రామలత నిర్మాణం కూడా జరిగింది. ఇదంతా కాకతాళీయం ఎలా అవుతుంది? ధర్మస్వరూపుడైన శ్రీరాముని దేవాలయం ఉన్నచోట, ప్రజలు ధర్మాన్ని తప్పకుండా ఉన్నచోట, ప్రకృతి కూడా తన ధర్మాన్ని ఖచ్చితంగా పాటిస్తుంది. వర్షాలు ఖచ్చితంగా పడతాయి. ఇది తిరుగులేని సత్యం ! ఇప్పుడు UAE లాంటి దేశాలలో కూడా ఇది రుజువైంది.ఇప్పుడు చెప్పండి. ఏ శాపం వల్ల కర్ణాటకలో నీళ్లు లేని పరిస్థితి వచ్చింది? తెలంగాణాలో ఎందుకు ఇప్పటికే రాబోతోంది? ఏ పార్టీ ప్రయోగించిన అభ్రాలివి? ధర్మస్వరూపుడైన శ్రీరాముడిని, శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని ద్వేషించే ప్రభుత్వాలున్న రాష్ట్రాలలో వర్షాలు ఎలా పడతాయి? అవి సస్య శ్యామలంగా ఎలా ఉంటాయి?రామబాణం మహిమ అంటే ఇలా ఉంటుంది. అది రాక్షసభాములను ఎడారిగా మార్చగలదు. బుద్ధి చెప్పుకుని పశ్చాత్తపడితే, ఎడారిలో కూడా వర్షాలను కురిపించగలదు. UAE ఉదాహరణ చాలదా? ఇంకా చాలకపోతే మరిన్ని ఉదాహరణలు భవిష్యత్తులో చూద్దురుగాని సిద్ధంగా ఉండండి !('గ్రహబలమేమి రామానుగ్రహ బలము గాని? (What can planets do if there is Lord Rama s gracey?)' అని త్యాగరాజస్వామి వంటి మహనీయులు ఊరకే అన్నారా?

జగన్ తోనే సుపరిపాలన సాధ్యం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి జగన్ తోనే రాష్ట్రం లో సుపరిపాలన సాధ్యమని భీమిలి నియోజక వర్గ వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగం గా 33 వ రోజు భీమిలి జోన్ 3 వ డివిజన్ క్రిష్ణ కోనీ, గొల్ల పీధుల్లో శుక్రవారం జరిగిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత 5ఏళ్ల కాలం లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ నెరవేర్చారని మరలా ముఖ్యమంత్రిగా జగన్ రావాలంటే వైసీపీ అభ్యర్థులను ఫాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ సందర్భం గా పలువురు అవంతి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

ఈస్ట్ కోస్ట్ గ్యాస్

టెండరు నం. 30245834, తేదీ: 15.04.2024

పని పేరు: 25 కి.మి.పొడవైన పోలీ వ్యవస్థాపన ఇంటర్ఫేస్ RDSO స్పెసిఫికేషన్ TI-SPC-PSI-LVCBIN-0121 లేదా తాజా ప్రకారం ప్లెయిన్ కంట్రోల్ మెకానిజం బిల్లింగ్ కొరకు, మరియు సహాయక ప్రక్రియ్ పూర్తి వివరాలను పంపిణీ చేయుటకు. టెండరు కొరకు కోరే అర్హత్ కోట్స్ (ఇందులో కాలం వెలిపరిచే తేదీ తర్వాత 30 రెండులు), తరువాత చేయుబారు: TPI.

పరిమాణం: 13 పెండర్లు.

సూచన మెలిబయట 90 రోజులు లోగా పట్టులు చేయాలి.

టెండరు తెరచే వేదిక మరలాయి సమయం:

15.05.2024 1500 గంటలు.

టెండరు డాక్యుమెంట్లు పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

వీజీలెన్స్ టెండరింగ్ మెలిబయిన్ మేనేజర్, బాత్రం

PR-52/P/24-25

మనీడు అవరణలో ఎలక్ట్రిన్ ప్రచారం నర్వహించిన వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 36 వార్డ్ లో నున్నపు వీధి, చెంగలరావు పేట ప్రాంతాల్లో మసీదు ఆవరణలో దక్షిణ నియోజకవర్గ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ముస్లింలను స్వయంగా కలసి , తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గాజు గ్లాస్ గుర్తుపై తనకు, సైకిల్ గుర్తుపై శ్రీ భరత్ గారికి ఓటు వేయాలని కోరారు. ముస్లిం లు మాట తప్పరని , తన పై చూస్తున్నన్న అదరాభిమానాలు మరువలేనవని అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మసీదు కమిటీలు పలు సమస్యలను వంశీ గారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తప్పకుండా తమ సమస్యలన్నీ నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. రాబోకాలంలో మసీదుల అభివృద్ధికి వక్ఫ్‌బోర్డు సంబంధించిన అంశాలను ప్రస్తావనకు తీసుకువచ్చారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, టిడిపి, బిజెపి ,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భీమిలి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ కాంగ్రెస్ పార్టీ భీమిలి మండలం లో పలు ప్రాంతాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేపట్టింది. పార్టీ భీమిలి నియోజక వర్గ అభ్యర్థి అడ్డాల వెంకట వర్మ రాజు(హోనిని వర్మ) మండలం లో అన్నవరం, పెద నాగమయ్య పాలెం, చిప్పాడ, ఆశపాలెం తదితర ప్రాంతాలలోగడప గడప కు పర్యటించి ప్రజలను నేరుగా కలుసుకొన్నారు. ఈ సందర్భం గా ఆయన కాంగ్రెస్ మేనిఫెస్టో ను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని, అలాగే భీమిలి వాసి అయిన తాను స్థానికుడనని, భీమిలి నియోజకవర్గం పై పూర్తి అవగాహన ఉందని హస్తం గుర్తు పై ఓటు వేసి తనను గెలిపిస్తే భీమిలి ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపెడతానని ఆయన స్పష్టం చేసారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదం మోహన్, మత్స్యకార ఫోరమ్(కాంగ్రెస్ పార్టీ) రాష్ట్ర అధ్యక్షులు కదిరి జగన్నాధం పల్ల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లో ఈ వి ఎంలు పరిశీలించిన డి.పి.ఓ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా నియోజక వర్గ కేంద్రమైన యలమంచిలి డిగ్రీ కళాశాలలో భద్రపరిచిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఈవీఎంలను శుక్రవారం నాడు జిల్లా ఎన్నికల పోలీసు పరిశీలకులు మోహన్ ఎమ్ దహకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంగణంలో చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్ల పై సంబంధిత సిబ్బందికి సూచనలిచ్చారు. మండలాల వారీగా గదుల కేటాయింపు,ఆయా మండలాల నుంచి వచ్చే ఈవీఎంలు,వీవీ ప్యాట్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూములు,అక్కడ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్ళే రూట్ మ్యాప్,భద్రత తదితర అంశాలను దృష్టిలో పెట్టుకొని తగు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.కేంద్ర,రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భద్రత తదితర అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా యలమంచిలి తాశీల్దార్ ఆర్.అప్పలరాజు,సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్, రూరల్ ఎస్సై సింహాచలం,ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ తదితరులు ఉన్నారు.

మార్కుల వేట

ఇప్పుడందే 600కు 599 మార్కులు వచ్చాయి ఒక పాపకు అని మరియు చాలామందికి 570 పైననే వచ్చాయి అని మనం చూస్తూ ఉన్నాం.. కానీ ఒకప్పుడు అలా ఉండేది కాదు.. పాను కావడమే చాలా కష్టంగా ఉండేది.. నాకు 402/600 వచ్చాయి.. 360 కి ఫస్టు క్లాసు.. కాలంలో ఫస్ట్ క్లాస్ రావడము అంటే చాలా గొప్ప..

ఒకప్పుడు ప్రతి తరగతి లో డిటెన్షన్ విధానం ఉండేది. అంటే ఆ క్లాస్ లో ఫెయిల్ అయితే అదే క్లాస్ మళ్ళీ చదవాలి. మళ్ళీ ఎవరు చదువుతారు అని జనాలు వాళ్ళకి వచ్చిన ఏదో ఒక పని చేసుకునే వాళ్ళు.

బ్రహ్మానందం రెడ్డి సిఎం గా ఉన్నప్పుడు ఆ సిస్టమ్ తీసేసి 7, 10 తరగతులకి డిటెన్షన్ పెట్టారు. అంటే 7 వ తరగతి లో ఫెయిల్ అయితే ఫెయిల్ అయినట్లే. మళ్ళీ చదవాలి. మా అప్పుడు అలా 7, 10 లో ఫెయిల్ అయితే ఇక వెనక్కి ఉండేది.

పదిలో ఫెయిల్ అయిన వాళ్ళు చక్కగా పాలం పనులు, పెళ్లి చేసుకోవడం, ఇంకెదన్నా పనికొచ్చే పనులు చేసుకునే వాళ్ళు.

తరువాత YSR సీఎంగా ఉన్నప్పుడు 2007 లో ఈ డిటెన్షన్ సిస్టంలో 7 వ తరగతిని కూడా తీసేసారు.. కేవలము పదవ తరగతికి మాత్రమే పెట్టారు..

పైగా పరీక్ష పేపర్ దిద్దడం చాలా క్లిష్టం గా ఉండేది. ఎంత బాగా రాసినా మార్క్ లు వేసే వాళ్ళు కాదు. అలాంటి పరీక్ష కోసం ముందు నుంచి బోలెడు ప్రిపరేషన్ ఉండేది.

ఈ చైతన్య నారాయణ మరియు ప్రైవేట్ స్కూల్స్ పాపా మొదలైన తర్వాత అంటే 2000 సంవత్సరం తరువాత ఎక్కువ మార్క్ లు రావాలి అని చెప్పి, ఏమి రాసినా మార్క్ లు ఇవ్వడం మొదలు పెట్టారు. అందరికీ పంద మార్క్ లే. ప్రశ్నపత్రాలు ఆ కాలేజీలో చదివిన వారికి ముందుగానే తెలియడం కూడా ఓ కారణంగా ఉండేది.. అంతేకాకుండా ప్రతి దానికి క్వొశ్చన్ అన్సర్ ఇట్టి పట్టించి పడేదే రాయించి అవే రాయించి ఓ పర్ఫెక్ట్ చెప్పేవాళ్ళు.. ఇక పరీక్షలో మక్కికి మక్కి రాయడం వల్ల మార్కులు ఎక్కువగా రాసాగాయి..

క్లాస్ లో ఒక్కడికి 80 వచ్చి అందరికీ 10-20 వస్తే వాడి రోల్ మోడల్ అవుతాడు. అందరికీ 100 వస్తే మిగతా వాళ్ళకి మోటివేషన్ ఎక్కడ ఉంటుంది.

తెలుగులో, ఇంగ్లీష్ లో పంద మార్క్ లు రావడం ఏమిటి, నాకు ఆశ్చర్యం గా ఉంది. దాని పీద పుల్ పేజ్ యాడ్ లు. అలా మార్క్ లు వచ్చిన పిల్లల పేరెంట్స్ నన్నాసులు అయితే కాదు కదా , అలా ఎలా వస్తాయి అని అడగాలి కదా, చదువు రాని వాళ్ళకి ఎక్కువ మార్క్ లు వేయడం ద్వారా వాళ్ళకి అన్యాయం చేస్తున్నారు.

అందుకే ఇక నుంచి పరీక్ష పేపర్ లు కంప్యూటర్ తో దిద్దించాలి. 80 మార్క్ లు వచ్చిన ప్రతి పేపర్ మూడు కంప్యూటర్ ల తో దిద్దించి, యావరేజ్ మార్క్ లు వేయాలి.

అంతేకాకుండా పిల్లలు పుట్టినప్పటినుంచి మెడిసిన్ ఇంజనీరింగ్ మరియు లా ఇలా డిసైడ్ చేసి వాళ్లను బదవ తరగతి నుంచి బ్రెయిన్ చేయడం మొదలు పెడతారు.. ఇక పదవ తరగతి ఇంటర్మీడియట్ అనేటివి ట్నీ క్వాలిఫైయింగ్ పరీక్షలలాటివే అభిప్రాయం చాలా తల్లిదండ్రులకు సమాజంలో ఉంది..

కొంతమంది చిన్నతనం నుంచే ఎంబెడ్స్ కోసం ప్రిపేర్ అవుతూ ఉంటారు.. మరికొందరు మార్కుల వేటలో పడి ముందుకు వెళ్లి తర్వాత ఈ ఎంబెడ్స్ కూడా ప్రిపేర్ అవుతూ ఉంటారు...

ఈ మార్కుల వేట అలవాటు పడిన తర్వాత మెడిసిన్ ఇంజనీరింగ్ లాంటి కోర్సులు చేరిన తర్వాత కూడా కేవలము మార్కుల కోసమే చదవడం అనేది అలవాటైపోయింది.. విషయపరిజ్ఞానం చాలా తక్కువగా ఉంటుంది.. జనరల్ నాలెడ్జ్ చాలా తక్కువగా ఉంటుంది.. కేవలం మార్కుల వేటనే ఉంటుంది.. ఇంటర్మీడియట్ , మెడికల్ లాంటి పరీక్షలలోనే కాకుండా చాలా చోట్ల ప్రాక్టికల్ పరీక్షలలో ఒక్కరు కూడా ఫెయిల్ కారు అందరినీ పాస్ చేసేస్తారు.. థియరీ పేపర్ కరెక్ట్స్ కూడా ఇప్పుడు కంప్యూటర్ కరెక్ట్స్ అయితే కరెక్ట్స్ ప్రతి ప్రశ్నకు మార్కులు వేసేటప్పుడు సైడ్ బేబుల్ లో మనకు టోటల్ మార్కులు చూసిస్తూ ఉంటుంది అప్పుడుల 50% మార్కులు అనగా పాస్ మార్కులు వేసేటట్లు పరీక్ష పేపర్లు దిద్దుతారు.. లేదా ఏవైనా బప్పంలాలు ఉంటే వాళ్లకుపుల్ మార్కులు వేసే సౌకర్యం పేపర్ దిద్దే వాళ్లకు ఎప్పటికప్పుడు తెలిసిపోతూ ఉంటుంది..

కావున మార్కుల ద్వారానే పాసు ఫెయిల్ నిర్ధారించే సిస్టం మారిపోయి, విషయపరిజ్ఞానికి మాత్రమే మనం ప్రాముఖ్యత ఇచ్చిన రోజు, ఈ మార్కుల వేట దాని చుట్టూ ఉన్న వ్యాపార సామ్రాజ్యం పతనమైపోయి మంచి విద్యార్థులు సమాజంలోకి వస్తారు..

డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి MS MCh

గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు

ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ వఫ్లిక్ రిలేషన్స్ కమిటీ మెంబర్..

నా శ్రీమతి దగ్గర నుండి ఫోన్....

"ఏవండీ.. వచేప్పుడు రెండు లీటర్ల పాలు తీసుకురారా"

"రెండా... ఎక్కువే నేమోనే..."

"ఏం కాదు... ఒకవేళ ఎక్కువైతే ఫ్రిడ్జ్ లో పెడదాంలే..."... ఫోన్ కట్ చేసింది...

ఫోన్ జేబులో పెడుతూ, "ఫ్రిడ్జ్ లో ఇంకా వున్నాయిందా..?", అని అశ్చర్యపోయా...

నా శ్రీమతి కి ఫ్రిడ్జ్ కీ ఎన్నో ఏళ్ళ అనుబంధం ఐతే,నాదీ ఫ్రిడ్జ్ దీ ఋణానుబంధం...

నేను ఫ్రిజ్ లో నుంచి ఏదైనా తీసుకోవాలంటే, దోరే తెరిచి, వొంగి చూస్తా... కావాల్సింది ఉందో, లేదో తెలియాలంటే, కనీసం నాలుగు అరల వారీగా చేర్చిన పెరుగు, పప్పు గిన్నెలూ, దోశ, ఇడ్డీ పిండి బాక్సులూ, ఇంకా ఏవిటో తెలీని గిన్నెలూ ఓ పది, పన్నెండు తియ్యాలి.

ఇప్పుడు... అష్టావధానం మొదలు... ఓ చోట చెయ్యి పెడితే, పక్కవి పడిపోకుండా కొన్నింటికి భుజం, మరి కొన్నింటికి మోకాలు, కొన్నిటిని తలతో ఆపుతూ, లోపల పెట్టిన చేత్తో అలా ఇలా కదిపితే... ఆ చిన్న కుదుపు ఓ చైన్ రియాక్షన్ లా మారి, తెరిచిన తలుపుకి ఓ బ్రెజిషన్ లా సోక, అ బరువైన తలుపు ఆమాంతం మూసుకోవటానికొచ్చి,

నన్ను గుద్దుకుంటుంది చూడూ... ఆహా... అప్పుడు ఏం చెయ్యాలో మెదడుకి అందదు... కళ్లూ, చేతులూ చాలా బిజీ... నడ్డి మీద దోరు... కోపమొస్తుంది... గట్టిగా అరవాలనిపిస్తుంది...

అరిస్తే, భార్యామణి రావటం ఆటుంచి, ఏవైనా రెండో, మూడో కింద పడతాయేమోనని భయం... గోల గోల...రచ్చ రచ్చ మొన్నామధ్య చంద్రముఖి సినిమా టీవీలో వస్తోంది. అదేదో గది తలుపు తెరవటానికి అందరూ భయపడుతున్నారు. కానీ, నాకేం భయం అనిపించలేదు. కానీ, మా ఫ్రిజ్జు దోరే... దీనికిదుపుమాద... దద పుట్టిస్తుంది...

ఓరోజు నా శ్రీమతి, "అన్నీ ఫ్రిజ్ లోనే ఉన్నాయి. కావాల్సినవి తీసుకుని, సమయానికి భోంచేయండీ అంది... మా అమ్మాయి యింటికి వెళ్తూ.. ఆ "ఫ్రిజ్" అనే పదం వినగానే, ఏదో అగ్నిపర్వతాలు పేలిన, భూన భోంతరాలు దద్దరిల్లిన అనుభూతి నాకు...

ఓసారి గోంగూర పచ్చడి ఫ్రిజ్ లో కష్టపడి వెతికి, అన్నంలో కలిపి, రెండు ముద్దలు తిన్నాక, తెలిసింది... అది గోంగూర కాదూ, గోరింటాకూ అని... అసలూ... అన్నుంటే గందరగోళం కాదూ ఎవరికైనా ... ఇంకా నయం ఏమేముంటాయో తెలుసా... నేను మా పాప పుట్టినరోజు కి అందరికీ పంచగా మిగిలిన చాక్లేట్లు, కాకి నుంచి తెచ్చిన గంగాజలం, నెయ్యి తియ్యాలని కాలాల వారీగా జాగ్రత్త చేసిన వెన్న గిన్నిలు, అప్పుడెప్పుడో త్వరగా చల్లగావ్వాలని దీఫ్రీజ్ లో పెట్టితే రాయిలా మారిన మంచినీళ్ళ సీసా... కనీసం రెండేళ్లనుంచి తెరవకుండా ఉండిపోయిన రకరకాల డబ్బాలూ, మూడు రకాల పెరుగు గిన్నెలు, వివిధ పేరు తెలియని పచ్చళ్ళు, కాలక్రమేణా కూరగాయల బాక్స్ లో పాచిపోయిన కూరగాయలు, దగ్గు సిరప్ బాటిళ్ళు, చెప్పుకుంటూ పోతే, ఇలా చిత్ర విచిత్రమైనవన్నీ చేరాయి...

ఏదో ఓ రోజు పొదరు డబ్బాలు, నైల్ పాలిష్ లు, సర్ఫ్, పొంపూలు, కూడా చేరవచ్చేమో...ఎందుకంటే అన్నింటి పైనా 'కీప్ ఇన్ ఎ కూల్ డ్రై ప్లేస్' అని వుంటుందికదా.

ఈ మధ్య ఓ పెద్దాయనతో మాట్లాడుతున్నా... మాటల మధ్యలో, "సీకు మీ పాపకి మాటలు ఉగ్గు పాలతో పోసిందోయ్...", అన్నారు. "జాగ్రత్తగా వెతికితే, ఆ ఉగ్గు పాలు కూడా మా ఫ్రిజ్ లో దొరుకుతాయి అండీ..." అన్నాను... నాకు అంత విస్సాలం మా ఫ్రిజ్ మీద...

ఐతే, మీకో విషయం చెప్పాలి... నాకెప్పుడైనా మనసు బాలేకపోతే, మా ఫ్రిజ్ తలుపు తెరిచి, అలా కాసేపు చూస్తూ ఉండిపోతా... "ఛి... ఛి... దీని ముందు నా సమస్యలెంత", అనిపించగానే, హాయిగా వెళ్ళిపోతా...

పొయిన వారం కొత్తగా ఉగాదికి కొన్న బట్టలు తీసుకొని మా యావిద ఫ్రిజ్ వైపు వెళ్తోంటే, నాకెందుకో అది స్లో మోషన్ లో కనపడింది. వెంటనే, నేను తనకీ, ఫ్రిజ్ కీ మధ్యలోకి వెళ్లి, అపి,

"అల్మారా అటూ", అని చూపించాను.

"ఓ... అవును కదా..!!", అని అటు వెళ్ళిపోయింది...

వెబితే ఆవిద గొణుగుతుంది గానీ, ఫ్రిజ్ తలుపు తెరిస్తే, వెన్నా, జున్నూ, పాలూ, పన్నీరూ, నగం కోసిన నిమ్మకాయా, కుళ్ళిన కొబ్బరికాయ ముక్కలు, ఎండిన కరివేపాకు, మళ్ళీ వాడాల్సిన చింతపండు పులుసూ, ఇంగువ ముద్దా - ఇవన్నీ కలిపి ఇదీ అని చెప్పలేని వానన వస్తుంది... అది దాదాపు నాప్తలీన్ బిళ్ళల లాంటి వానసకు దగ్గరగా ఉంటుంది... దాన్ని భరిస్తూనే వెతకాలి, ఏం వెతకాలన్నా...ఏమో బొద్దింకలు చేరకూడదని అవి కూడా పెట్టిందేమో..

అస్సల్లు... మొన్నీమధ్యే తెలిసింది... ఏదో వెతుకుతూ, దాదాపు ఫ్రిజ్ లో నగం వస్తువులు బయటకు తీసా... అప్పుడు కనిపించింది ఫ్రిజ్ తలుపు తెరవగానే వెలిగే ఒక బల్బు...

అప్పుడే ఓ పచ్చడి సీసా కూడా కనిపించింది... తర్వాత తెలిసింది, అది మా అత్తగారు బతికున్న రోజుల్లో తయారు చేసింది అని...ఆవిడ జ్ఞాపకార్థం పెట్టిందేమో...

చివరి మాట ఏమంటే... ఇంతకీ అది ఫ్రిజ్జా లేక అన్నింటినీ భనీభవింపజేసే పుష్పకవిమానమా.... ఏమో నని నరిగ్గా గమనించలేదేమో...మా కోడలి పిల్లతో అంటోంది, "అమ్మాయ్, ఎంతకాలం, ఆ మజ్జిగ గిన్నె, సాంబారు గిన్నె, పాలగిన్నె...ఇంకా .... నాకు.. నా పైన.. ఆ ఫ్రిజ్ పై జాలి వేసింది.

భర్త అంటే ఆ ఫ్రిజ్ లాగా అన్నీ భరిస్తూ, అసలు కోపమే రాకుండా కూల్ కూల్ గా ఉండాలని...

పూల్ మఖానాలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు!

లోటస్ సీడ్స్, పూల్ మఖానా.. ఇవి చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసిన అల్పాహారం. దక్షిణ భారతదేశంలో కంటే ఉత్తర భారతదేశంలోనే వీటిని అధికంగా తింటారు. వీటిని ఎలా వండుకొని తిన్నా రుచికి రుచికి ఆరోగ్యానికి ఆరోగ్యం. అయితే వండిన తినడం కంటే కూడా పచ్చివి తింటేనే మస్తు మస్తు పోషకాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా నిద్రలేమి సమస్యతో బాధపడే వారు పూల్ మఖానా తింటే మంచిదని వివరిస్తున్నారు.

గ్లాసెడు పాలు తాగి పూల్ మఖానా తిన్నారంటే మస్తు నిద్ర: ఆందోళన, నిద్రలేమి, నిద్ర పట్టకపోవడం వంటి సమస్యల వల్ల చాలా మందికి నిద్రకు దూరం అవుతున్నారు. అలాంటి వాళ్లకు మధ్యలో ఒక్కసారి కూడా మెలుకువ రాకుండా బాగా నిద్రపోవాలంటే రాత్రిపూట గ్లాసెడు పాలు తాగి ఆ తర్వాత ఈ పూల్ మఖానా తింటే మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మీరు గనుక నిద్రలేమి సమస్యతో బాధ పడుతున్నట్లు అయితే ఈ చిట్కాను కచ్చితంగా పాటించి చూడండి. మంచి ఫలితాలు వస్తాయి.

గర్భిణులు, బాలింతలకు మరింత మంచిది: లోటస్ సీడ్స్ తినడం వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు వంటి పెద్ద రోగాలు దరిచేరవట. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయని.. కేలరీలు తక్కువగా ఉంటాయని తెలుస్తోంది. అలాగే సోడియం కూడా తక్కువగా ఉంటుందట. కాబట్టి రక్తపోటు ఉన్నవారు కూడా దీన్ని తినవచ్చు. పొటాషియం ఎక్కువగా ఉంటుంది కాబట్టి అరటి పండు తిన్నంత బలం వస్తుంది. గర్భిణులు, బాలింతలకు పూల్ మఖానా మరింత మేలు చేస్తుంది. రక్తహీనత రాకుండా చేయడం, వచ్చిన వారిలో తగ్గించడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది.

నూనెలో వేయించడానికి బదులు పెనం మీద వేయించుకోండి: యాంటీ ఆక్సిడెంట్లలో ముఖ్యమైన గాలిక్ యాసిడ్, క్లోరోజెనిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి చర్మాన్ని మంచిగా మెరిపిస్తాయి. అయితే వీటిని నూనెలో వేయించకుండా నేరుగా పెనం మీద వేయించుకొని తినాలి. పచ్చివి తింటే మరింత మంచిది. వీటిని తింటే ఆకలి పెరుగుతుంది. అలాగని బరువు పెరుగుతారని అస్సలే అనుకోవద్దు. ఆకలి వేసినా బరువు తగ్గించడంలోనూ పూల్ మఖానా ముందే ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అడ్డుకుంటుంది.

ఈ తామర గింజలు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తాయి: ఇందులో హానికారక శాచురేటెడ్ కొవ్వు చాలా తక్కువగా ఉంటుంది. పీచు కూడా ఎక్కువగా ఉంటుంది. వీటిని తింటే గుండె జబ్బులు రావు. మలబద్ధకం సమస్యకు కూడా చెక్ పెట్టవచ్చు. పూల్ మఖానాతో వండిన వంటల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. కాబట్టి కాస్త తిన్నా పొట్ట నిండిన భావన వస్తుంది. అలాగే మానసిక ఆందోళనలు, డిప్రెషన్ వంటివి రాకుండా అడ్డుకుంటాయి. ఈ తామర గింజలను తింటే శరీరంలోని వ్యర్థాలను ఇవి బయటకు పంపిస్తాయి.

పొట్ట తగ్గాడానికి వెల్లుల్లి, తేనె ఇలా తినండి!



మీరు బరువు తగ్గడానికి సహజమైన మరియు సమర్థవంతమైన మార్గం కోసం చూస్తున్నట్లయితే, వెల్లుల్లి మరియు తేనె యొక్క శక్తివంతమైన కలయిక మీరు ప్రయత్నించవలసిన మొదటి విషయం.

వెల్లుల్లి మరియు తేనె రెండూ వాటి ఔషధ గుణాల కోసం పురాతన కాలం నుండి ఉపయోగించబడుతున్నాయి. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి గుండె ఆరోగ్యాన్ని రక్షించడం వరకు మీకు వివిధ ప్రయోజనాలను అందిస్తుంది.

అలాగే, ఈ కలయిక మీ శరీర బరువును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. వెల్లుల్లి మరియు తేనె మిశ్రమాన్ని ఇంట్లో ఎలా తయారు చేసుకోవాలి?

జీవక్రియను పెంచుతుంది : వెల్లుల్లి దాని థర్మోజెనిక్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. అంటే శరీరంలోని మెటబాలిక్ రేటును పెంచడానికి ఇది సహాయపడుతుంది. వెల్లుల్లిని తేనెలో కలిపితే, అది సహజ చక్కెరలను శక్తి వనరుగా అందిస్తుంది. ఈ కలయిక జీవక్రియను మెరుగుపరుస్తుంది మరియు బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

ఆకలి అనుభూతిని తగ్గిస్తుంది వెల్లుల్లి మరియు తేనె రెండూ మీ ఆకలిని అణిచివేసే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. వెల్లుల్లి మిమ్మల్ని సంతృప్తి పరిచే సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది.

తేనె, మరోవైపు, మీ తీపిని ఆరోగ్యకరమైన రీతిలో సంతృప్తిపరచడం ద్వారా ఆకలిని అరికట్టడంలో సహాయపడుతుంది. ఇది అతిగా తినకుండా నిరోధిస్తుంది మరియు బరువు తగ్గడానికి దారితీస్తుంది.

జీర్ణక్రియకు తోడ్పడుతుంది : వెల్లుల్లి మరియు తేనె సాంప్రదాయకంగా జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. వెల్లుల్లి జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది, తేనె జీర్ణవ్యవస్థను ఉపశమనం చేస్తుంది. ఆరోగ్యకరమైన గట్‌ను ప్రోత్సహించ డం ద్వారా, ఈ సమ్మేళనం జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది మరియు బరువు పెరగకుండా చేస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది: ఊబకాయం మధుమేహంతో ముడిపడి ఉంటుంది. అందువల్ల, బరువు నిర్వహణకు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా నిర్వహించడం చాలా ముఖ్యం. వెల్లుల్లి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంటుంది మరియు తేనె తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది.

ఇది రక్తంలో చక్కెర రోగులలో నెమ్మదిగా మరియు క్రమంగా పెరుగుదలను మాత్రమే కలిగిస్తుంది. అలాగే, వెల్లుల్లి మరియు తేనె కలయిక బ్లడ్ షుగర్ స్పైక్‌లను నివారించడంలో సహాయపడుతుంది మరియు బరువు పెరిగే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తుంది: వెల్లుల్లి మరియు తేనె రెండింటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ మరియు ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షించడంలో సహాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు మీ మొత్తం ఆరోగ్యానికి మరియు బరువు తగ్గడంలో సహాయపడతాయి.

వెల్లుల్లి మరియు తేనె ఉపయోగించడం ఎలా? కావాల్సినవి: వెల్లుల్లి. 1కప్పు , లవంగం 1 ,ముడి తేనె

తయారుచేయు విధానం: వెల్లుల్లి రెబ్బలు ఒలిచి మెత్తగా రుబ్బుకోవాలి. మిశ్రమం మీద తేనె పోసి బాగా కలపాలి. దీన్ని గాలి చొరబడని గాజు సీసాలో వేసి మూతపెట్టి ఒక వారం పాటు నాననివ్వాలి. ఒక వారం తరువాత, వెల్లుల్లి మరియు తేనె మిశ్రమం ఉపయోగించడానికి సిద్ధంగా ఉంటుంది.

మీ బరువు తగ్గించే ప్రయాణంలో వెల్లుల్లి మరియు తేనె మిశ్రమాన్ని చేర్చుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. పైన ఇచ్చిన రెసిపీని అనుసరించడం ద్వారా మీరు ఇంట్లో వెల్లుల్లి మరియు తేనె మిశ్రమాన్ని సులభంగా తయారు చేసుకోవచ్చు.

షుగర్ ఫ్రీ ఫ్రూట్స్

ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం చూస్తున్నారా? శరీరంలో చక్కెర తీసుకోవడం తగ్గించండి. షుగర్ ఫ్రీ ఫ్రూట్స్ మరియు షుగర్ ఫ్రీ ఫ్రూట్ జ్యూస్ లిస్ట్ ఇక్కడ ఉంది.

నేటి యుగంలో మిమ్మల్ని ఫిట్టర్ మరియు హెల్తీగా మార్చే జీవనశైలిని కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం తొలగించాల్సిన ఒక విషయం చక్కెర. ఊబకాయం వంటి వివిధ పరిస్థితులకు చక్కెర ప్రధాన కారణమని తెలిసింది. మీరు ప్రాసెస్ చేసిన చక్కెరలను వదులుకున్నప్పటికీ, మీరు పండ్ల చక్కెర అంశానికి కొత్తవారు కావచ్చు.

షుగర్ ఫ్రీ ఫ్రూట్స్: డయాబెటిక్ పేషెంట్లు తమ షుగర్ లెవెల్స్‌పై చెక్ పెట్టాలి. అనేక రకాల పండ్లలో చక్కెర శాతం తక్కువగా ఉంటుంది లేదా పూర్తిగా ఉండదు. అలాంటి పండ్ల కోసం మనం షుగర్ ఫ్రీ ఫ్రూట్స్ అనే పదాన్ని ఉపయోగిస్తాము. సహజంగా చక్కెర లేని పండ్లు ఇక్కడ జాబితా చేయబడ్డాయి.

1. బొప్పాయి: పండులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో సోడియం తక్కువగా ఉన్నట్లు తెలిసింది. ఇది తక్కువ కొలెస్ట్రాల్ మరియు తక్కువ చక్కెర కంటెంట్‌తో సంబంధం కలిగి ఉంటుంది. తక్కువ సోడియం కంటెంట్ మరియు లైకోపీన్ యొక్క ఉనికి గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది మరియు రక్త ప్రవాహాన్ని నియంత్రిస్తుంది.బొప్పాయి విటమిన్ ఎ, సి మరియు ప్రోటీన్ వంటి పోషకాలను అందిస్తుంది. ఇందులో మంచి ఫైబర్ కూడా ఉంటుంది. షుగర్ ఫ్రీ ఫ్రూట్ వివిధ రకాల క్యాన్సర్ల నుండి కూడా రక్షిస్తుంది.

2. దోసకాయ: పండు వేసవి కాలంలో ప్రసిద్ధి చెందింది. ఇది శరీరంపై శీతలీకరణ మరియు హైడ్రేటింగ్ ప్రభావాన్ని అందిస్తుంది కాబట్టి ఇది సలాడ్‌ల కోసం విస్తృతంగా ఉపయోగించబడుతుంది. ఎలాంటి డైట్ ప్లాన్ కోసం, పోషకాహార నిపుణులు ఎల్లప్పుడూ దోసకాయలను చేర్చమని సూచిస్తారు. పొటాషియం మరియు విటమిన్ సి దోసకాయలో లభించే పోషకాలు. మీరు వాటిని శాండ్‌విచ్‌లు, సూప్‌లు మరియు పాస్తాలో కూడా ఉపయోగించవచ్చు.

3. నిమ్మకాయలు: మీరు మీ డైట్ ప్లాన్‌లో షుగర్ ఫ్రీ ఫ్రూట్ ఆప్షన్‌గా నిమ్మకాయలను చేర్చుకోవచ్చు. ఇందులో అధిక మొ త్తంలో విట మిన్ సి ఉంటుంది. అలాగే, యాంటీ ఆక్సిడెంట్ కంటెం ట్ రిఫ్రెష్ షుగర్ ఫ్రీ డ్రింక్స్‌కు ఇది మంచి ఎంపిక. ఒక గ్లాసు నీళ్లతో నిమ్మరసం కూడా బరువు తగ్గించే డైట్‌కి మంచి జోడింపు.

4. జామపండ్లు : జామ అనేది అధిక ఫైబర్ కలిగిన పండు, ఇది మధుమేహ వ్యాధికి ఉపయోగపడుతుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనానికి సహాయపడుతుంది మరియు అధిక మొత్తంలో యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది.

అలాగే, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఏకైక తక్కువ చక్కెర పండు ఇది. గమనించదగ్గ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే జామ పండ్లలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇంకా, ఇది టైప్ 2 డయాబెటిస్‌ను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఈ ప్రయోజనాలు తక్కువ షుగర్ డైట్ ప్లాన్‌కి ఇది మంచి ఎంపిక.

5. పుచ్చకాయలు: పుచ్చకాయ అనేది అధిక మొత్తంలో విటమిన్ సి కలిగి ఉండే ఒక హైడ్రేటింగ్ పండు. గమనించదగ్గ వాస్తవం ఏమిటంటే 100 గ్రాముల పండులో కేవలం ఆరు గ్రాముల చక్కెర ఉంటుంది. జామపండ్ల మాదిరిగానే, పుచ్చకాయలలో గ్లైసెమిక్ లోడ్ చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి మీరు పుచ్చకాయ తింటే, మీ రక్తంలో చక్కెర స్థాయిలు తక్షణమే పెరగవు.

6. అవోకాడో: పోషకాహార నిపుణులు అవోకాడోను ఆహార ప్రణాళికలకు ఉత్తమమైన వస్తువుగా ఇష్టపడతారు. దీనికి కారణం అధిక మొత్తంలో పోషకాలు మరియు తక్కువ చక్కెర కంటెంట్. అలాగే, అవకాడోలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది.

7. ద్రాక్షపండు: డైటీషియన్లు మరియు పోషకాహార నిపుణుల కోసం, ద్రాక్షపండ్లు డైట్ ప్లాన్‌లో ముఖ్యమైన భాగంగా ఉంటాయి. ద్రాక్షపండులో తక్కువ మొత్తంలో చక్కెర ఉంటుంది మరియు షుగర్-కాన్షియస్ కోసం కొవ్వు రహితంగా ఉంటుంది. దగ్గు మరియు జలుబు పరిస్థితులలో పండు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. ఇది మంచి మొత్తంలో విటమిన్ సి కంటెంట్‌ను కలిగి ఉంటుంది మరియు స్కర్వీ నుండి కోలుకోవడానికి సహాయపడుతుంది.

8. స్ట్రాబెర్రీలు & బ్లాక్బెర్రీస్: స్ట్రాబెర్రీలో ఉండే పోషకాల గురించి అందరికీ తెలుసు. 100 గ్రాములలో, 5 గ్రాముల చక్కెర కంటెంట్, 2 గ్రాముల ప్రోటీన్ మరియు 5.5 గ్రాముల ఫైబర్ కంటెంట్ ఉంటుంది. అలాగే, బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ చక్కెర రహిత పండ్లు మంచి ఆహార ఎంపికగా ఉంటాయి.

9. కివి : కివీఫ్రూట్ అని కూడా పిలువబడే ఆకుపచ్చ రంగు పండు విటమిన్ సి మరియు ఫైబర్ యొక్క గొప్ప మూలం. ఇంకా, ఒక కివీ ముక్కలో కేవలం 6 గ్రాముల చక్కెరతో, ఇది ఒక మంచి షుగర్ ఫ్రీ ఫ్రూట్ ఆప్షన్‌ని వెతుకుతున్న వారికి అందిస్తుంది.

10. టమోటాలు: టొమాటోలు విటమిన్ ఎతో నిండి ఉన్నాయి మరియు మధుమేహం ఉన్న రోగులకు సూపర్ ఫుడ్. అధ్యయనాల ప్రకారం, ఈ పండ్లు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి మరియు గుండె ఆరోగ్యానికి మంచివి. లైకోపీన్ ఉనికి దీనికి కారణం.

11. పీచెస్ పీచ్‌లు రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడతాయి. పీచుల్లో క్యాలరీల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది మరియు విటమిన్ సి, ఎ మరియు పొటాషియం యొక్క మంచి చక్కెర రహిత మూలంగా ప్రసిద్ధి చెందింది. ఇది (సిఫార్సు చేయబడిన ఆహారం తీసుకోవడం) ఆర్‌డిఐ మొత్తాన్ని మెరుగుపరచడానికి ఉపయోగ పడుతుంది. ఇందులో 2 గ్రాముల ఫైబర్ మరియు 1.3 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది. అలాగే, 100 గ్రాముల సర్వింగ్‌కు ఆర్‌డిఐ మొత్తం దాదాపు 20%.

12. సీతాఫలం : సీతాఫలం సున్నా చక్కెర కంటెంట్‌కు ప్రసిద్ధి చెందింది మరియు వివిధ పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఒక కప్పు సీతా ఫలంలో 13 గ్రాముల కంటే తక్కువ చక్కెర మరియు ఫైబర్, పొటాషియం, ఫోలేట్ వంటి పోషకాలు (సిఫార్సు చేయబడిన డైటరీ అలవెన్సులు) ఆర్‌డిఎ స్థాయిలలో ఉంటాయి.

షుగర్ ఫ్రీ ఫ్రూట్ జ్యూస్ : పండ్ల రసం ఆరోగ్యకరమైన పానీయాలలో ఒకటి. ఎక్కువ ప్రయోజనాలను పొందేందుకు, ఎలాంటి చక్కెరను జోడించకుండా పండ్ల రసాన్ని తీసుకోవడం ఉత్తమమైన మార్గం. కొన్ని షుగర్ ఫ్రీ ఫ్రూట్ జ్యూస్‌లు క్రింద ఇవ్వబడ్డాయి.

1. టమోటా రసం : టొమాటో జ్యూస్‌ని హెల్త్ డ్రింక్‌గా ఉపయోగించడం విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. ఇది రుచికరమైన చక్కెర రహిత పండ్ల రసం, ఇందులో అధిక పోషకాలు ఉంటాయి. ఒకే 250 ml సర్వింగ్‌లో కింది మొత్తంలో పోషకాలు ఉంటాయి.

2. ఆపిల్ రసం: అత్యంత ఆసక్తికరమైన రసాలలో ఒకటి, ఆపిల్ రసం, రెండు రకాలుగా అందుబాటులో ఉంది. మొదటిది పల్ప్ కంటెంట్ కలిగి ఉన్న మేఘావృతమైన రసం. మరొకటి స్పష్టమైన ఆపిల్ రసం. జ్యూస్‌లో మితమైన పొటాషియం ఉంటుంది, ఇది ఎలక్ట్రోలైట్‌గా పనిచేస్తుంది. ఇది నరాల సంకేతాలు మరియు గుండె ఆరోగ్యానికి ముఖ్యమైనది. గుజ్జు రసంలో స్పష్టమైన రసం కంటే 2 నుండి 5 రెట్లు ఎక్కువ యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఉంటుంది.

3. ఆరెంజ్ : జ్యూస్ అత్యంత ప్రజాదరణ పొందిన మరియు ఇష్టపడే జ్యూస్ రకాల్లో ఒకటి, ఆరెంజ్ జ్యూస్ సాధారణ పండ్లలో అత్యుత్తమ పోషక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది సాధారణంగా అల్పాహారం సమయంలో వినియోగించబడుతుంది మరియు పోషకాల యొక్క క్రింది కంటెంట్ విలువలను కలిగి ఉంటుంది:

జ్యూస్ ఆరోగ్యానికి మంచిదని మరియు యాంటీఆక్సిడెంట్ మరియు విటమిన్ సి యొక్క అధిక విలువను కలిగి ఉందని కనుగొనబడింది. కొన్ని నారింజ రకాలు ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే కాల్షియం యొక్క మంచి మొత్తాన్ని కలిగి ఉంటాయి.

4. ద్రాక్షపండు రసం: గ్రేప్‌ఫ్రూట్ జ్యూస్, గ్రేప్‌ఫ్రూట్ జ్యూస్ అనేది యాంటీఆక్సిడెంట్-రిచ్ డ్రింక్ మరియు వ్యాధులతో ప్రభావవంతంగా పోరాడటానికి సహాయపడుతుంది. ఈ షుగర్ ఫ్రీ జ్యూస్‌లోని పోషకాలు క్రింది విధంగా ఉన్నాయి.

షుగర్ ఫ్రీ డ్రై ఫ్రూట్స్ జాబితా

డ్రై ఫ్రూట్స్, పేరు చెప్పినట్లు, చాలా ఎక్కువ పోషక ప్రయోజనాలను కలిగి ఉన్న పండ్ల యొక్క నిర్జలీకరణ రూపాలు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ఇవి సరిపోతాయి. మధుమేహాన్ని నియంత్రించడంలో మరియు నిర్వహించడంలో సహాయపడే అత్యంత సాధారణ షుగర్ ఫ్రీ డ్రై ఫ్రూట్స్ జాబితా క్రింద ఇవ్వబడింది:

1. వాల్నట్ : అనవసరమైన ఆహారాన్ని తినకుండా ఉండటానికి మరియు బరువు తగ్గడాన్ని నిర్వహించడానికి సహాయపడండి. అలాగే, ఆల్ఫా-పోయిక్ యాసిడ్ వాపును తగ్గించడానికి మరియు మధుమేహాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది.

2. బాదం: జీర్ణవ్యవస్థ మరియు రక్తపోటు స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది.

3. పిస్తాపప్పులు : అధిక శక్తి గల సూపర్‌ఫుడ్, పిస్తాలను రెండు భోజనాల మధ్య చిరుతిండిగా ఉపయోగించవచ్చు.

4. బెర్రీలు: కొవ్వు లేని పెరుగుతో కలిపినప్పుడు, ఇవి డయాబెటిక్ రోగులకు గొప్ప డెజర్ట్ ఎంపిక.

5. ఆప్రికాట్లు: కృత్రిమ చక్కెర లేకుండా ఆహారాలకు రుచులను జోడించడానికి ఉపయోగపడుతుంది.

ఈ డ్రింక్ తో 3 వారాల్లో అధిక బరువుకు చెక్

హెల్తీ లైఫ్ కావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటుంటారు. హెల్తీ లైఫ్ కావాలంటే బరువుపై ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంటుంది. దాంతోపాటు శరీరం ఎప్పటికప్పుడు డీటాక్స్ అవుతుండాలి. మార్కెట్‌లో చాలా రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నా అన్నింట్లోనూ దుష్పరిణామాల ముప్పు వెంటాడుతుంది. అందుకే సహజసిద్ధమైన కొన్ని చిట్కాలతో ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

స్థూలకాయం సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు ప్రకృతిలో చాలా రకాల పదార్థాలున్నాయి. ఇందులో ముఖ్యమైనది తెల్ల ఆనపకాయ. సాధారణంగా తెల్ల ఆనపకాయను ఎప్పుడూ చూసి ఉండరు. ఇది అన్ని ప్రాంతాల్లో లభించదు కానీ ఆరోగ్యపరంగా చాలా అద్భుతమైంది. తెల్ల ఆనపకాయ జ్యూస్ నిజంగా అద్భుతమైన ఔషదమని చెప్పవచ్చు. ఇది బరువు తగ్గించడంతో పాటు శరీరాన్ని డీటాక్స్ చేస్తుంది. ఆనపకాయంటే ఇష్టపడేవారికి మరీ మంచిది. రుచితో పాటు బరువు తగ్గేందుకు లాభిస్తుంది. అధిక బరువు నియంత్రణ నుంచి మొదలుకుని శరీరాన్ని డీటాక్స్ చేసేంతవరకూ ఆనపకాయ వివిధ రకాలుగా ఉపయోగపడుతుంది.

ఆనపకాయ శరీరానికి ఎనర్జీ కల్గిస్తుంది. తెల్ల ఆనపకాయ జ్యూస్ శరీరానికి ఫ్రెష్‌నెస్, ఎనర్జీ అందిస్తుంది. మీ దినచర్యను అద్భుతంగా తీర్చిదిద్దుతుంది. రోజంతా ఏ విధమైన ఒత్తిడి లేకుండ ఉంటుంది. తెల్ల ఆనపకాయను నియమిత మోతాదులో రోజూ తీసుకుంటే బరువు తగ్గించవచ్చు. ఇంకా ఆరోగ్యకరమైన ఇతర ప్రయోజనాలు చాలా ఉన్నాయి.

బరువు తగ్గించడమనేది ఇటీవలి కాలంలో ఓ ఛాలెంజ్ అనే చెప్పవచ్చు. ఎందుకంటే కొంతమంది ఎన్నిరకాలుగా ప్రయత్నించినా విఫలమౌతుంటారు. ఈ పరిస్థితుల్లో తెల్ల ఆనపకాయతో ఆశించిన ఫలితాలు పొందవచ్చు. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి. పోషక పదార్థాలు మెండుగా ఉంటాయి. తెల్ల ఆనపకాయ అనేది చర్మానికి చాలా ప్రయోజనకరం. ఇందులో మిటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. మీ చర్మాన్ని సుందరంగా, మెరిసేలా చేస్తుంది. తగిన మోతాదులో రోజూ తీసుకుంటే మంచి పలితాలు పొందవచ్చు.

జీర్ణవ్యవస్థను సరి చేసేందుకు తెల్ల ఆనపకాయ బాగా పనిచేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. కడుపులో తలెత్తే గ్యాస్‌ను తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శరీరాన్ని ఎప్పటికప్పుడు డీటాక్స్ చేయడం చాలా అవసరం. ఆధునిక జీవనశైలిలో ఇది తప్పనిసరి. శరీరంలోని వివిధ అంగాల్లో పేరుకునే విష పదార్థాలను తొలగించడంతో తెల్ల ఆనపకాయ అద్భుతంగా పనిచేస్తుంది.

శనగపిండి-బీట్ రూట్‌తో ఇలా చేస్తే.. మీ చర్మం మెరవడం ఖాయం

ఉరుకుల పరుగుల జీవితం. అంతా హడావిడి. ట్రాఫిక్ లో ఆఫీసులు, కాలేజీలకు వెళ్లి ఇంటికొచ్చే సరికి ఆ పొల్యూషన్‌లో చర్మంపై మృతకణాలు పేరుకుపోతాయి. అది టాన్‌గా మారి చర్మం నల్ల బడుతుంటుంది. దానిని క్లీన్ చేయించుకునేందుకు బ్యూటీ పార్లర్‌కు వెళ్లాలి.

రెండు-మూడు బీట్ రూట్ లను తీసుకుని వాటి తొక్కలు తీసేసి సన్నగా కోరు తీసుకోవాలి. అలా తరిగిన బీట్ రూట్ ను పూర్తిగా ఎండేంత వరకూ రెండు మూడు రోజులు ఎండలో ఎండబెట్టాలి. తడిలేకుండా పూర్తిగా ఎండిన బీట్ రూట్ పొడిని సాఫ్ట్ గా అయ్యేంత వరకూ చేతితో నలపాలి. ఇప్పుడీ బీట్ రూట్ పొడికి రెండింతలు సమంగా శనగపిండిని తీసుకుని అందులో కలుపుకోవాలి.

దీనిని ఒక గాజు సీసాలో (గాజు సీసానే ఎందుకంటే పురుగు పట్టకుండా ఉంటుంది) భద్రపరచుకోవాలి. ప్రతిరోజు రాత్రి స్నానం చేశాక రెండు మూడు స్పూన్ల ఈ మిశ్రమంలో రోజ్ వాటర్ లేదా మామూలు నీరు కలిపి.. ముఖం, మెడ, చేతులకు పట్టించాలి. అది పూర్తిగా ఆరిపోయాక చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి.

డ్రై స్కిన్ ఉన్నవారు రోజ్ వాటర్ బదులు పాలను వాడటం మంచిది. క్లీన్ చేసిన వెంటనే సబ్బు, బాడీ లోషన్, మాయిశ్చరైజర్ వంటివి వాడకూడదు. లేదంటే స్నానం చేసే ముందే శరీరానికి నలుగులా పెట్టుకోవచ్చు. ఇలా ప్రతిరోజూ చేస్తే మీ చర్మసౌందర్యం పెరగడంతో పాటు.. ముఖం కూడా కాంతివంతంగా ఉంటుంది. ముఖం, మెడ, చేతులపై పేరుకున్న టాన్ తొలగిపోతుంది.

దిబ్బిడిలో వైసీపీకి సీనియర్ నాయకుడు రాజీనామా

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గంలో బుచ్చయ్యపేట మండలం దిబ్బిడి గ్రామంలో నేడు వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు వియ్యపు అప్పారావు కుమారుడు అచ్చం నాయుడు నేడు విశాఖ డైరీ డైరెక్టర్ సత్యనారాయణ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో అచ్చినాయుడు మాట్లాడుతూ పలు దఫాలుగా యాదవులపై ధర్మశ్రీ చేస్తున్న వ్యాఖ్యలు అవమానపరిచే విధంగా ఉండడంతోనే వైసీపీని వీడానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు దేవర అప్పారావు, సీనియర్ నాయకులు అడ్డూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

33 వ వార్డు పార్టీ కార్యాలయం ప్రారంభించిన "వాసుపల్లి"

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 33వ వార్డు నీలమ్మ వేప చెట్టు రోడ్లో వైసిపి పార్టీ కార్యాలయాన్ని దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రారంభించారు. శ్రీ నీలమ్మ వేప చెట్టు అమ్మవారి ఆలయ చైర్మన్ బోర శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ వార్డులో వెంకటేశ్వర స్వామి మెట్ట నివాసులకు శాశ్వత పరిష్కారం అందించామన్నారు. అలానే బోర శ్రీనివాస్ తో పాటు మరో రెండు బృందాలుగా ప్రచారం ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. దక్షిణ నియోజక వర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైసీపీని గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

జన సమూహంతో కూటమి అభ్యర్థి నామినేషన్

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గంలో తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థిగా కేఎస్ఎన్ఎస్ రాజు నామినేషన్ చోడవరం నియోజవర్గం నాలుగు మండలాల నుండి తరలివచ్చిన జన ప్రభంజనం మధ్య తప్పేడు గుళ్ళు.కోలాటాలు.తీన్మార్లతో మారుమ్రోగిన చోడవరం కాంప్లెక్స్ దగ్గర నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అతి బాబు పివీఎస్ఎన్ అని రాజు గూనూరు మల్లు నాయుడు గారు జడ్పిటిసి మచ్చి రాజు గారు బొడ్డెడ గంగాధర్ గారు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

100% వీవీప్యాట్ స్లిప్‌ల లెక్కింపు కుదరదు:సుప్రీం

దిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న ఈవీఎం-వీవీప్యాట్ క్రాస్ వెరిఫికేషన్ వ్యవహారంపై సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో 100 శాతం వీవీప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఈ మేరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఒకే అభిప్రాయంతో రెండు తీర్పులు వెలువరించింది.

ఈ పిటిషన్లపై ఇటీవల సుప్రీంకోర్టు విస్తృతంగా విచారణ జరిపిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రొటోకాల్‌లు, సాంకేతిక అంశాలపై ఎన్నికల సంఘానికి పలు ప్రశ్నలు సంధించిన ధర్మాసనం.. ఈసీ నుంచి సమగ్ర వివరణ తీసుకుంది. అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన న్యాయస్థానం.. పేపర్ బ్యాలెట్ ఓటింగ్ డిమాండ్లు సహా అన్ని పిటిషన్లను కొట్టివేస్తూ ఉత్తర్వులు వెలువరించింది.

ఈ సందర్భంగా ఎన్నికల సంఘానికి పలు ఆదేశాలు జారీ చేసింది. ఈవీఎంలో సింబల్ లోడింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆ యూనిట్‌ను సీల్ చేయాలని తెలిపింది. దాన్ని కనీసం 45 రోజుల పాటు భద్రపర్చాలని సూచించింది. ఫలితాల ప్రకటన తర్వాత అభ్యర్థులు ఏడు రోజుల్లోపు తమ అభ్యంతరాలను తెలియజేయాలని పేర్కొంది. అప్పుడు ఇంజినీర్ల బృందం మైక్రో కంట్రోలర్ ఈవీఎంలో బర్న్ చేసిన మెమొరీని తనిఖీ చేయాలని తెలిపింది. ఈ వెరిఫికేషన్‌కు అయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలని వెల్లడించింది. ఒకవేళ ఈవీఎం ట్యాంపర్ అయినట్లు తేలితే... ఖర్చులు తిరిగి ఇవ్వాలని సూచించింది.

ఈ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడటం.. అనవసర అనుమానాలకు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక, కౌంటింగ్ సమయంలో పేపర్ స్లిప్‌లను లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ మెషిన్‌ను ఉపయోగించాలన్న పిటిషనర్ల సూచనను పరిశీలించాలని జస్టిస్ ఖన్నా ఈసీకి తెలిపారు. అంతేగాక, ప్రతి పార్టీ పక్కన గుర్తుతో పాటు బార్‌కోడ్ కూడా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

ప్రస్తుతం ఓ అసెంబ్లీ స్థానంలో ఐదు ఈవీఎంలలోని ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో వెరిఫై చేస్తున్నారు. అలా కాకుండా మొత్తం స్లిప్పులను సరిపోల్చాలని పిటిషనర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈసీ మాత్రం అది సులభం కాదని చెబుతోంది. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం లేదని కోర్టుకు వివరించింది.

మహిళ హత్యాచారం కేసులో పోలీసులకు చిక్కిన నిందితులు

నితీష్‌కుమార్‌ను న్యాయస్థానానికి తీసుకెళ్తున్న పోలీసులు

హైదరాబాద్, : అర్ధరాత్రి తర్వాత మహిళపై సామూహిక అత్యాచారం.. ఆపై హత్య.. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులకు సీసీ కెమెరాల్లో ఇద్దరూ పరారయ్యే అస్పష్ట చిత్రాలు తప్ప ఒక్క ఆధారం లభించలేదు. వేలిముద్రలు, జాగిలాలు, నేర చరిత్ర ఆధారంగా నిందితుల్ని గుర్తించాలనుకున్నా ఆచూకీ చిక్కలేదు. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో కూకట్‌పల్లి పోలీసులు.. నిందితులు వాహనంలో ప్రయాణించిన మార్గాల ఆధారంగా 45 కిలోమీటర్ల మేర దాదాపు 1200 సీసీ కెమెరాలను జల్లెడ పట్టారు. బైకు నంబరు పసిగట్టి నిందితుల్ని కనిపెట్టారు. కూకట్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో మహిళ హత్యాచారం కేసులో ఇద్దరు నిందితులు పోలీసులకు చిక్కారు. నిందితుల్లో ఒకరు మైనరు. కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ డి.కృష్ణమోహన్‌తో కలిసి ఏసీపీ కె.శ్రీనివాసరావు గురువారం వివరాలను వెల్లడించారు.

అత్యాచారం.. హత్య..: ఏపీలోని రాజమహేంద్రవరానికి చెందిన మహిళ(45).. భర్త చనిపోవడంతో కొన్నాళ్ల క్రితం నగరానికి వచ్చి ఒంటరి జీవితం గడుపుతోంది. మూసాపేట వైజంక్షన్‌లోని వాహన షోరూంలో స్వీపర్‌గా పనిచేస్తూ చిత్తు కాగితాలు ఏరుకుంటూ ఉపాధి పొందేది. బిహార్‌కు చెందిన నితీశ్‌కుమార్ దేవ్(24), బాలుడు సంగారెడ్డిలోని బార్ అండ్ రెస్టారెంట్‌లో పనిచేస్తున్నారు. నిత్యం తాగేవారు. ఈనెల 20న స్నేహితుడు బిహార్ వెళ్తుండటంతో ఆ ఇద్దరూ అతన్ని కలిసేందుకు బైకుపై ప్యారడైజ్ వద్దకు వచ్చి తిరిగి వెళ్తూ కూకట్‌పల్లి సమీపంలోని ప్రశాంత్‌నగర్‌లో టీ తాగేందుకు ఆగారు. అక్కడ ఆ మహిళ ఒంటరిగా కనిపించగా ఆమెను అనుసరించారు. నిర్మానుష్య ప్రాంతంలోని భవనం వద్దకు వెళ్లగానే ఆమెను సెల్లార్‌లోని దుకాణాల వద్దకు లాక్కెళ్లి ఇద్దరూ అత్యాచారం చేశారు. ఆమె పారిపోబోతుంటే ఆమె తలను నేలకేసి కొట్టి చంపేశారు. ఇద్దరూ పరారయ్యారు.

నిందితులు వెళ్లే బైకు నంబరు సరిగా కనిపించక దర్యాప్తు క్లిష్టంగా మారడంతో ఎస్సైలు పి.రామకృష్ణ, ఆర్.ప్రేమ్‌సాగర్, జి.చంద్రకాంత్, టి.ఇంద్రసేనారెడ్డి 4 బృందాలుగా ఏర్పడి జల్లెడ పట్టారు. కూకట్‌పల్లి వైజంక్షన్ నుంచి సంగారెడ్డి వరకు 45 కిలోమీటర్ల పొడవునా మొత్తం 1,400 సీసీ కెమెరాలను పరిశీలించారు. నంబరు ప్లేటుపై అంకెలు కనిపిస్తున్నా ఆంగ్ల అక్షరాలు స్పష్టంగా లేవు. అంచనా వేయగా 10 బైకులు సరిపోలాయి. కొందరి వివరాలు ఆరా తీసి చివరకు వాహనాన్ని గుర్తించారు. చివరగా కొనుగోలు చేసిన వ్యక్తి ఇచ్చిన సమాచారం ఆధారంగా నిందితులు సంగారెడ్డిలోని బార్‌లో పనిచేస్తున్నట్లు తేలడంతో పోలీసులు నిందితుడు నితీష్‌కుమార్‌ను, బాలుడిని అదుపులోకి తీసుకున్నారు.

శ్రీశైలంలో వైభవంగా భ్రమరాంబాదేవి కుంభోత్సవం

శ్రీశైలం ఆలయం: అష్టాదశ శక్తి పీఠక్షేత్రమైన శ్రీశైలంలో కుంభోత్సవం వైభవంగా ప్రారంభమైంది. శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారి ఆలయాన్ని నిమ్మకాయలతో అలంకరించారు. ఉత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తెల్లవారుజామున ప్రాతఃకాల పూజల అనంతరం అర్చకులు అమ్మవారికి నవావరణ పూజ, త్రిశతి, అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు నిర్వహించారు. ఆ తర్వాత కొబ్బరి, గుమ్మడికాయలను సాత్విక బలిగా సమర్పించారు. అదే సమయంలో హరిహరరాయ గోపురం వద్ద మహిషాసురమర్దిని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శుక్రవారం సాయంత్రం కుంభోత్సవ కీలక ఘట్టం ప్రారంభం కానుంది. అమ్మవారి ఆలయ సింహ మండపం వద్ద అన్నాన్ని రాశిగా పోస్తారు. ప్రదోశకాల పూజల అనంతరం మల్లికార్జున స్వామికి అన్నాభిషేకం చేస్తారు. స్వామివారి ఆలయ ద్వారాలు మూసివేసిన అనంతరం స్త్రీ వేషధారణలో ఆలయ ఉద్యోగి భ్రమరాంబాదేవికి కుంభహారతి సమర్పించనున్నారు. ఆ తర్వాత రెండో విడత సింహ మండపం వద్ద కొబ్బరి, గుమ్మడికాయలను సాత్విక బలిగా సమర్పిస్తారు. కుంభహారతి సమయంలో భ్రమరాంబాదేవికి అధిక పరిమాణంలో పసుపు, కుంకుమలను సమర్పించి శాంతి ప్రక్రియను నిర్వహించనున్నారు.

బొగ్గు ఓడను విశాఖ పోర్టుకు మళ్లించండి..

అమరావతి: విశాఖ స్టీల్‌ప్లాంటు ప్రయోజనాలను పరిరక్షించడమే తమకు ముఖ్యమని హైకోర్టు వ్యాఖ్యానించింది. బొగ్గు సరఫరా లేక ప్లాంటు మూతపడే పరిస్థితి రావడం దురదృష్టకరమని పేర్కొంది. అదానీ గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికుల సమ్మె పరిష్కారానికి ఉన్నతాధికారులు చొరవ చూపించి ఉండాల్సిందని అభిప్రాయపడింది. మరోవైపు స్టీల్‌ప్లాంటుకు బొగ్గు సరఫరా చేసేందుకు.. అదానీ గంగవరం పోర్టులో ఉన్న బొగ్గు ఓడను విశాఖ పోర్టుకు మళ్లించాలని అదానీ పోర్టు యాజమాన్యాన్ని ఆదేశించింది. బొగ్గు సమస్యకు పరిష్కారం చూపాలంటూ సీఎస్‌కు స్టీల్‌ప్లాంటు సీఎండీ లేఖ రాశారని గుర్తుచేసింది. వివరాలు సమర్పించాలని ప్రభుత్వ న్యాయవాదికి సూచించింది. సీఎస్, విశాఖ పోలీసు కమిషనర్‌ను వ్యాజ్యంలో ప్రతివాదులుగా చేర్చాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. వారి వాదన విన్నాక తగిన ఆదేశాలు ఇచ్చేందుకు విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయ సూర్య గురువారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

నిర్వాసిత కార్మికుల సమ్మె కారణంగా అదానీ గంగవరం పోర్టు నుంచి విశాఖ స్టీల్‌ప్లాంటుకు రావాల్సిన బొగ్గు సరఫరాకు అవరోధం కలుగుతోందని స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కె.వెంకట దుర్గాప్రసాద్ హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ప్లాంటుకు బొగ్గు సరఫరా జరిగేందుకు చర్యలు తీసుకునేలా విశాఖ కలెక్టర్‌ను ఆదేశించాలని కోరారు.

గురువారం జరిగిన విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది అంబటి శ్రీకాంత్‌రెడ్డి వాదనలు వినిపించారు. 'అదానీ గంగవరం పోర్టులో కార్మికుల సమ్మెతో ఉక్కు పరిశ్రమకు వెళ్లాల్సిన బొగ్గు సరఫరా నిలిచింది. స్టీల్‌ప్లాంటులోని మూడు ఫర్నెస్‌లలో ఒకటే పనిచేస్తోంది. బొగ్గునిల్వలు లేకపోతే ప్లాంటు మూతపడుతుంది. వేలమంది కార్మికుల, ఉద్యోగుల జీవనోపాధి దెబ్బతింటుంది' అని తెలిపారు.

విశాఖ కలెక్టర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని పోర్టు యాజమాన్యానికి కలెక్టర్ సూచించారన్నారు. ఎన్నికల విధుల్లో ప్రస్తుతం తీరిక లేకుండా ఉన్నట్లు తెలిపారు.

అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం తరఫున సీనియర్ న్యాయవాది వైవీ రవిప్రసాద్ వాదనలు వినిపించారు. 'పోర్టు నిర్మాణానికి దిబ్బపాలెం, గంగవరం గ్రామాల నుంచి 2వేల ఎకరాలు సేకరించారు. పునరావాస ప్యాకేజి కింద 500 మందికి ఉద్యోగాలిచ్చారు. రూ.22వేల జీతం ఇస్తున్నా రూ.36వేలకు పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. స్వచ్ఛంద పదవీవిరమణకు ఒక్కో కార్మికుడికి రూ.50 లక్షలు డిమాండ్ చేస్తున్నారు. 500మంది కార్మికులు, వారి కుటుంబసభ్యులు అకస్మాత్తుగా పోర్టుగేటు వద్ద సమ్మెకు దిగి, ఎవరూ లోపలకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. కార్యకలాపాలు నిలిచిపోయి రోజూ రూ.5కోట్ల నష్టం వస్తోంది. విశాఖ స్టీల్‌ప్లాంటుకు చెందిన 2.7లక్షల టన్నుల బొగ్గునిల్వలు గంగవరం పోర్టులో ఉన్నాయి. 80వేల టన్నుల బొగ్గుతో ఉన్న ఓడను విశాఖ పోర్టుకు ఇప్పటికే తరలించాం. మరో ఓడ అన్‌లోడ్ కాకుండా గంగవరం పోర్టులో ఉంది. శాంతిభద్రతల సమస్య ఏర్పడినా పోలీసులు పట్టించుకోవడం లేదు' అని తెలిపారు.

17 వేల ఐసీఐసీఐ క్రెడిట్ కార్డులు బ్లాక్

బెంగళూరు: సాంకేతికత లోపం వల్ల దాదాపు 17 వేల క్రెడిట్ కార్డులు ప్రభావితమైనట్లు ఐసీఐసీఐ బ్యాంక్ అంగీకరించింది. ఈ కార్డులు డిజిటల్ మాధ్యమాల్లో పొరపాటున ఇతరుల ఖాతాలకు అనుసంధానమైనట్లు తెలిపింది. అయితే, దీన్ని వెంటనే సవరించినట్లు బ్యాంకు తెలిపింది. అలాగే ఇప్పటి వరకు డేటాను దుర్వినియోగపర్చినట్లు తమకు సమాచారం అందలేదని తెలిపింది. ఎవరైనా ఆర్థికంగా నష్టపోతే.. పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చింది.

అసలు ఏమైంది..

బ్యాంకు అధికార ప్రతినిధి తెలిపిన వివరాల ప్రకారం.. ఆన్‌లైన్‌లో చూసినప్పుడు ఇప్పటికే ఉన్న కస్టమర్ ఖాతాలకు కొత్త క్రెడిట్ కార్డ్‌లు తప్పుగా అనుసంధానమయ్యాయి. అంటే ఇప్పటికే ఉన్న కస్టమర్లు.. మరొకరి కోసం ఉద్దేశించిన కొత్త కార్డ్ వివరాలను చూడగలిగారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అవ్వగానే.. తాము అసలు దరఖాస్తు చేయకున్నా.. కొత్త కార్డ్ వివరాలు కనిపించాయని పలువురు సోషల్ మీడియాలో వెల్లడించారు. బుధవారం సాయంత్రం నుంచే ఈ సమస్య సామాజిక మాధ్యమాల్లో వెలుగులోకి వచ్చింది. బ్యాంకు దీన్ని గురువారం ధ్రువీకరించింది.

ఓటీపీ ఉండగా..

తాజా పరిణామంలో క్రెడిట్ కార్డు పూర్తి సంఖ్య, సీవీవీ వంటి వివరాలు బహిర్గతమయ్యాయి. వీటిని దుర్వినియోగపర్చి మోసపూరిత లావాదేవీలు చేసే అవకాశం ఉంటుంది! అయితే, ఓటీపీ లేకుండా ట్రాన్సాక్షన్ చేయడం కుదరదని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా బహిర్గతమైన వివరాల ద్వారా ఎలాంటి మోసం జరిగి ఉండకపోవచ్చునని అంచనా వేస్తున్నారు.

కార్డులన్నీ బ్లాక్..

మరోవైపు ప్రభావితమైన కార్డులన్నింటినీ బ్లాక్ చేసినట్లు ఐసీఐసీఐ బ్యాంక్ వెల్లడించింది. కొత్తవారికి మరోసారి కార్డులు జారీ చేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పటి వరకు సమాచారం దుర్వినియోగమైన ఘటనలు తమ దృష్టికి రాలేదని తెలిపింది. కస్టమర్లు చింతించాల్సిన అవసరం లేదని.. ఎలాంటి నష్టం జరిగినా పరిహారం చెల్లించే బాధ్యత తమదేనని హామీ ఇచ్చింది.

ఆర్‌బీఐ ఆంక్షల తరుణంలో..

బ్యాంకుల డేటా సెక్యూరిటీ అంశాల్లో లోపాలపై ఆర్‌బీఐ కఠినంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే కోటక్ మహీంద్రా బ్యాంకుపై ఆంక్షలు విధించింది. కొత్త కస్టమర్ల చేరికలు, క్రెడిట్ కార్డుల జారీని నిలిపివేయాలని ఆదేశించింది. ఈ తరుణంలో ఐసీఐసీఐ ఉదంతం వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే, సదరు బ్యాంకు మాత్రం ఈ ఆందోళనలను కొట్టిపారేసింది. తాము జారీ చేసిన మొత్తం కార్డుల్లో తాజాగా ప్రభావితమైన వాటి వాటా కేవలం 0.1 శాతం మాత్రమేనని తెలిపింది.

పరవాడలో మే 1న ఉచిత వైద్య శిబిరం

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సబ్ స్టేషన్ వద్ద ఏ కొనా హోటల్‌ఎదురుగా అద్య సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ అధ్వర్యంలో మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పటల్ సమక్షంలో మే 1 ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు హాస్పటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో రొమ్ము, నోటి మరియు గర్భాశయ క్యాన్సర్ నివారణకు పరీక్షలు చేయబడును అని తెలిపారు. కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోరారు.

చేపల కోసం వేసిన వల బరువెక్కింది.. దాన్ని పైకి లాగి చూడగా.. కాసుల పంట

లక్ కలిసిరావడం అంటే ఇదే అనుకుంటాను. సాధారణంగా జాలర్లు వేటకు వెళ్తే.. చేపలు, పీతలు, రొయ్యలు వంటివి చిక్కుతుంటాయి. వాటిని అమ్మి జీవనం సాగిస్తూ ఉంటారు. కానీ కొన్ని అరుదైన సందర్భాల్లో.. అత్యంత అరుదైన చేపలు చిక్కుతుంటాయి. అవి కాసుల పంటను తెచ్చిపెడతాయి. సుడి బాగుంటే 3 నుంచి 4 నెలలు కష్టపడితే వచ్చే ఆదాయం.. ఒక్క రోజులో వచ్చిపడుతుంటది. తాజాగా చెన్నై తంజావూరులో ఓ మత్స్యకారుడికి అలాంటి లక్కే తగిలింది. ఆదిరంపట్టినం ప్రాంతానికి చెందిన మత్స్యకారుడు రవి ఇటీవల సముద్రంలో చేపల వేటకు వెళ్లాడు. వల వేసి బయటకు లాగిన తర్వాత.. ఆతడు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యాడు. అందుకు కారణం.. ఆ వలలో చిక్కిన గోల్డ్ ఫిష్. ఆదేనండి కచిడి చేప. ఆది కూడా 25 కేజీల బరువుంది. ఇంకేముంది తన పంట పండిందని ఆనందపడ్డాడు. 'ప్రాప్తానియా దయాకాంత్' అనేది ఈ చేప శాస్త్రీయ నామం. బ్లాక్‌స్పాటెడ్ క్రోకర్ అని కూడా పిలుస్తారు.

కచిడి చేపను వేలం వేసేందుకు మార్కెట్‌కు తీసుకొచ్చాడు రవి. ఇది చాలా అరుదుగా చేప అవ్వడంతో, కొనుగోలు చేయడానికి వ్యాపారులు ఎగబడ్డారు. రూ.1000తో ప్రారంభమైన చేప వేలం ఎట్టకేలకు రూ.1,87,770కి వద్ద ముగిసింది. ఈ చేప సాధారణంగా గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్ర తీర ప్రాంతాలలో కనిపిస్తుంది. తమిళనాడు తీరంలో ఈ చేపలు చాలా అరుదుగా కనిపిస్తాయని స్థానిక మత్స్యకారులు తెలిపారు.

ఈ చేప గాల్ బ్లాడరిని శస్త్రచికిత్స దారాలను ఉత్పత్తి చేయడానికి ఉపయోగిస్తారు. సింగపూర్‌లో, ఖరీదైన వైన్లను శుభ్రం చేయడంలో ఈ చేప రెక్కలను వాడతారట. దాని మాంసాన్ని సౌందర్య సాధనాల తయారీకి ఉపయోగిస్తారు. మందుల తయారీలోనూ దీని భాగాలను ఉపయోగిస్తారని పేర్కొన్నారు. ఈ చేపలకు ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని చెబుతారు.

ఎన్నికల ప్రచారంలో కాణతాలకు జనీసీరాజనం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం చిన్న రామస్వామి దేవాలయం దానరగడ్డ రోడ్ అంబేద్కర్ నగర్ ప్రాంతాలలో శుక్రవారం ఉదయం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ గడపగడపకు ప్రచారం ముమ్మరంగా సాగింది. బొడ్డేడ జోగినాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొణతాలకు పెద్ద ఎత్తున తీన్మార్, తప్పుడు గుళ్ళు, కోలాటాలు పలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ప్రతి గడప లోను మహిళలు కొణతాలకు హారతులు ఇస్తూ మీ గెలుపు ఖాయం అంటూ రామకృష్ణ కి భరోసా ఇచ్చారు. మీ పిల్లలు భవిష్యత్తు బాగుండాలి అన్న మన ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా కూటమి ప్రభుత్వం వస్తేనే మన అభివృద్ధి చెందుతా మని కనుక మీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు గాజు గ్లాస్ గుర్తుపై అలాగే మన ఎంపీ అభ్యర్థి సీఎం.రమేష్ కి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కొణతాల అభిమానులు పాల్గొన్నారు.

27వార్డులో ముమ్మర ప్రచారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గురువులు, మాజీ కార్పొరేటర్ రవిరాజు, పద్మనాభం అమ్మాజీ తదితర ముఖ్య నాయకులు పాల్గొని వాసుపల్లి తో పాటు ఓటర్లను అభ్యర్థించారు. కూటమి కుండ బద్దలు కొడతామని, దక్షిణంలో అత్యధికంగా ఉండే మైనారిటీ ముస్లింలు క్రిస్టియన్ లు వైసీపీకి మాత్రమే ఓటు వేస్తున్నారన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపితో జతకట్టిన టిడిపి జనసేన అనలు గుట్టు బట్టబయలు అయిందన్నారు. ప్రజల్ని ఇక మభ్య పెట్టలేరని జగనన్న అందించిన సంక్షేమ పథకాలే తమకు వెపన్ లా పనిచేస్తున్నాయన్నారు. ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చిన వైసీపీ ప్రభుత్వానికి మళ్లీ గెలిపించుకోవడానికి ప్రజల సంతోషంగా మద్దతు తెలుపుతున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. 48 46 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయని జన వాహిని బలం మాదని అన్నారు. అన్ని వార్డులో విస్తృతంగా వైసిపి ప్రచారాలు కొనసాగుతున్నాయన్నారు. కుమారుడు వాసుపల్లి సూర్య, కోడలు రాశి, మరోవక్క మా నాయకులు ద్రోణం శ్రీవాణి, మూగి శ్రీనివాస్ అయా వార్డుల్లో గడప గడపకు వెళ్లి ప్రజల్ని అభ్యర్థిస్తున్నారన్నారు.

27 వార్డు ప్రచారంలో గొల్లపు రఘురాం, చిట్టిబోయిన శివ, అజయ, అశోక్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 30 వ తేదీన జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ముద్రించిన.పోస్టర్ ను శుక్రవారం.ఎం వి పి కాలనీ లో గల ఎస్‌వివిపివిఎంఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీశ్వర రావు ఛాంబర్ లో సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నర వ ప్రకాశ రావు.జగదీశ్వర రావు తో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు..స్వచ్ఛంద సంస్థలు సమన్వయం తో పనిచేసి నప్పుడే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్య మవుతుంది అని అన్నారు నగరం లో బాల కార్మికులు పెరుగుతూనే అన్నారు ముఖ్యంగా కోవిడ్ తరువాత వీరి సంఖ్య. బాగా పెరిగింది.అని ఆవేదన వ్యక్తం చేశారు నరవ ప్రకాశ రావు మాట్లాడుతూ ఏప్రిల్ 30.జాతీయ బాల కార్మిక దినం సందర్భాన్ని పురస్కరించుకుని ప్రజల లో అవగాహన కల్పించేందుకు నగరం లో పలు ప్రాంతాల లో పోస్టర్ లను ఆతికించి కరపత్రాలు పంపిణీ చేస్తా మని చెప్పారు. ఈ కార్యక్రమం లో సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ జ్ఞానేశ్వర్ బాఫ్లీ.డాక్టర్ అప్పారావు. తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి స్వతంత్ర అభ్యర్థిగా తాడి గోవిందు నామినేషన్

పరవాడ, (విశాఖ సమాచారమ్): పెందుర్తి నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పరవాడ మండలం తాడి గ్రామానికి చెందిన బంతికోరు గోవిందరాజు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం తన అభిమానులు కార్యకర్తలతో తాడి నుండి ర్యాలీగా బయలుదేరి పెందుర్తి ఎమ్మార్వో ఆఫీసులో రిటర్నింగ్ ఆఫీసర్ శేష శైలజ కు ఆయన నామినేషన్ అందజేశారు. ఫార్మా కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమ గ్రామాన్ని ఎన్ని ప్రభుత్వాలు మారినా పట్టించుకోవడం లేదంటూ, తమ గ్రామ సమస్యను పరిష్కరించుకోవడానికి, పెందుర్తి నియోజకవర్గం లో దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంతికోరు పెంటారావు, దీపురుపల్లి అప్పలనాయుడు, సిరిమల్ల మహేశ్వరరావు, బండారు జగదీష్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి స్వతంత్ర అభ్యర్థిగా తాడి గోవిందు నామినేషన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బజరంగ్ రోడ్వేస్ గేబ్వే CFS వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. శ్రీ ప్రతాప్ పట్నాయక్ మేనేజింగ్ డైరెక్టర్, జతేంద్ర నాయక్ లాజిస్టిక్స్ మేనేజర్ మరియు బజరంగ్ రోడ్వేస్కు చెందిన ఆరేష్ కుమార్, హ్యాపీ పట్టనాయక్- Sr మేనేజర్ సప్లై చైన్ FAMD మరియు R. సురేష్ బాబు సీనియర్ పర్యవేక్షణలో, ఏరియా మేనేజర్, టాటా స్టీల్ లిమిటెడ్ నుండి పోర్ట్ కార్యకలాపాలు, గేబ్వే CFS నుండి రామబాబు గారు మేనేజర్. విశాఖపట్నంలోని సింహాద్రి మరియు సాగర దుర్గా అనుపత్రి వైద్యుల సహకారంతో వైద్యులు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు మరియు కార్యాలయ సిబ్బంది, డ్రైవర్లు, హెల్పర్లు మరియు ఇతర రోజువారీ వేతన కార్మికులందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు మరియు ఈ ఉచిత మందులలో భాగంగా B.M.I, బ్లడ్ డ్రైజర్ మరియు బ్లడ్ షుగర్ పరీక్షలు చేశారు. డ్రైవర్లు, హెల్పర్లు మరియు ఇతర రోజువారీ వేతన కార్మికులందరికీ పంపిణీ చేయబడింది.

వ్యక్తిగతంగా మరియు వారి కుటుంబాలు వారి వృత్తిపరమైన మరియు రోజువారీ జీవితంలో భరించే పని భారం మరియు సాధారణ పని ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుంటే, నివారణ మెడికేర్ విధానం సహాయంతో వారి శారీరక మరియు వైద్య శ్రేయస్సును నిర్ధారించడానికి ఇది ఒక తీవ్రమైన ప్రయత్నం.

జరగునున్న ఎన్నికల్లో వైసిపిదే ఘన విజయం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 82 వార్డు లో కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ సిపి ఇంటింటికి ఎన్నికల ప్రచారం ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు కు మద్దతుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. వచ్చే ఎన్నికల్లో గెలిచేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని దాని కి ఉదాహరణ ఉత్తరాంధ్రలో జన సమ్మద్రం మధ్య జరుగుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలే అందుకు నిదర్శనం అన్నారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధి చెందాలంటే స్థానిక నాయకుడినే గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో. వైఎస్ఆర్సిపి నాయకులు. దాడి బోగలింగం, కాండ్రేగుల సతీష్ కుమార్, దాడీ సూరిబాబు, మద్దాల గణేష్, పాలమార శెట్టిశ్రీను, కాండ్రేగుల జగ్గారావు, కాండ్రేగుల రామకృష్ణ, గైవరి రాజు, కడిపికెట్టి సతీష్, గుండా రమేష్ గుప్తా, కర్రి భాస్కరరావు, సోమాదుల హేమ, పలక సత్యనారాయణ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ క్షేత్రంలో గజలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఇశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గజలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకాలు గావించారు .శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ గజలక్ష్మి అమ్మవారికి పంచామృతభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజి, ఉమాదేవి దంపతులు భక్తులు పాల్గొన్నారు.

డాక్టర్ శైలేష్ వనియ శైల్ కు హనుమాన్ సేవా అవార్డు 2024

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): హనుమాన్ జయంతి రోజున ఖంభోలాజ్ సాహిత్య సేవా సంస్థ జాతీయ అధ్యక్షుడు డా. హనుమాన్ సేవా అవార్డ్ 2024ని మనం ఫౌండేషన్ శైలేష్ వానియా శైల్ సామాజిక సేవను గుర్తించి అందజేసింది.

ఆయన అద్భుతమైన ఉపాధ్యాయుడని, అలాగే సామాజిక సేవకుడని సంస్థలెలియచేసింది, విద్యా రంగంలో ఆయన చేస్తున్న సేవ అభినందనీయం. అన్ని రచనలను పరిశీలించిన తరువాత, డా. శైలేష్ వానియా శైల్‌కు ఈ అవార్డు లభించింది.

ఎంపీ, ఎమ్మెల్యేలను గెలిపిద్దాం: వెంకటలక్ష్మి పీలా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పరిశీలకులు లివెంకటలక్ష్మి పీలాలి పాడేరును అభ్యర్థించారు. చింతపల్లి మండలం , పాడేర్ పీటింగ్లో మరియు కొయ్యూరు మండల పాడేర్ పీటింగ్లో. ముఖ్య అతిథిగా పాల్గొని. . ఎన్నికల ప్రచారం నిర్వహించారు. . ఈ సందర్భంగా ఎంపీగ గుమ్మ తనూజ రాణి ని, ఎమ్మెల్యేగా మత్స్యరాస విశ్వేశ్వర రాజు ని గెలిపించాలని కోరారు. అదివాసీలకు జగన్మోహన్ రెడ్డి అండగా నిలబడ్డారని ఈ ఎన్నికల సమయంలో ఆయనకు మనం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రెండు ఓట్లూ ఎమ్మెల్యే, ఎంపీలకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్మోహన్ రెడ్డి గారికి బహుమతిగా ఇద్దామని అన్నారు. వచ్చే నెల 13వ తేదీన ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

చిరస్మరణీయులు వానపల్లి రవికుమార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చిరస్మరణీయులు, సంఘ సేవకులు కీర్తిశేషులు వానపల్లి రవికుమార్ గారికి 3వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ రవికుమార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళి లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని .గారు చేసిన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా గుర్తు చేశారు .కార్యక్రమంలో రవికుమార్ గారి కుటుంబ సభ్యులు, టిడిపి ,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జైల్లో ఉండవలసిన వారు పరిపాలన చేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుంది

అనకాపల్లి, (విశాఖ సమాచారం): మండలం లో గల కొత్తూరు లో గురువారం జరిగిన బహిరంగ సభలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ కు సినీ నటుడు పృథ్వీరాజ్ కి టిడిపి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ మీ ప్రాంతంలో మీరు ఎన్నుకున్న గుడ్డి మంత్రి అమర్నాథ్ పరిశ్రమల శాఖ మంత్రిగా ఉండి ఏ అభివృద్ధి చేశాడని ఉన్న పరిశ్రమలు అమ్ముకొని అప్పుడాల పరిశ్రమ నూడిల్స్ పరిశ్రమలు తీసుకురావడమే పరిశ్రమల మంత్రి చేసిన అభివృద్ధిని ఎద్దేవా చేశారు. చెల్లెల్ని కూడా బయటకు గెంటేస్తే సొంత పార్టీని వదిలిపెట్టి వేరే పార్టీలో చేరిందని అన్నారు. ఇటువంటి నీచ రాజకీయాలు దుర్మార్గపు పాలన అంతమొందించాలంటే కూటమి అభ్యర్థి అయిన కొణతాల రామకృష్ణ కి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అలాగే ఏపి.రమేష్ కి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవుతారని అప్పుడే మనం అభివృద్ధి దిశలో పయనించగలమని అన్నారు. అనంతరం కూటమి అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల మాట్లాడుతూ నేను రాజకీయాల నుంచి విరమించాలనుకున్న సమయంలో పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నేను మళ్ళీ రాజకీయల్లోకి రావలసి వచ్చిందని అలాగే నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు కూటమి ఏర్పడితేనే మన యువతకు నిరుద్యోగ సమస్య మన రాష్ట్రం మన ప్రాంతం అభివృద్ధి చేసుకోగలమన్న ఉద్దేశంతో వారిద్దరిని కలిసిన ఘనత కూడా పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని అన్నారు. జైల్లో ఉండవలసిన వాడు పరిపాలన చేస్తే రాష్ట్రంలో భూకబ్జాలు మైనింగ్ లిక్కర్ వ్యాపారాలు ఇవే అభివృద్ధి చెందుతాయని కనుక జైలుకు వెళ్లవలసిన వాళ్లని జైలుకు పంపించి పరిపాలన దక్షత కలిగిన నాయకుడిని మనం ఎన్నుకున్న రోజే మనం మన ప్రాంతం మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మన ప్రాంతంలో నిరుద్యోగ సమస్య కేంద్రం నరేంద్ర మోడీ సహకారంతో మన పార్లమెంట్ అభ్యర్థి ఏపిం రమేష్ పరిశ్రమలను తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని మరియు మహిళా మణులు అందరికీ సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అలాగే జిల్లా మొత్తం ఎక్కడికైనా ఫ్రీగా టికెట్ లేకుండా ప్రయాణించేందుకు ఆర్టీసీ బస్సు లలో సౌభ్యం మరియు మీకు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి పథకం వర్తిస్తుందని ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో పొందుపరిచి ఉన్నాయని ఇవన్నీ నెరవేర్చుకోవాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు కొత్తూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైసిపి అరాచక పాలన అంతం కూటమి విజయంతోనే సాధ్యం

అనకాపల్లి, (విశాఖ సమాచారం): అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ విశ్వసనీయత, నైతిక లేని ముఖ్యమంత్రి ఈ జగన్మోహన్ రెడ్డి. 2019 ఎన్నికలలో నాటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి వాడిన "ఒక్క ఛాన్స్" అనే పదం ప్రజలకు పండేళ్ల తరువాత కూడా మరచిపోలేని అతి పెద్ద ప్రతికూల అనుభవం మిగిల్చింది. ఐదేళ్ల జగన్ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబడడంతో పాటు బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అణగ దొక్కబడ్డారు. ఐదేళ్ల ముఖ్య మంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన తర్వాత 2024 ఎన్నికలలో "మరొక్క ఛాన్స్" అనే మాట వింటుంటే ప్రజల వెన్నులో వణుకు పుడుతోంది. నమ్మి ఒకసారి వైసీపీకి ఓటేస్తే రాష్ట్రం మూడు దశాబ్దాలు అభివృద్ధిలో వెనక్కి పోయింది, మరోసారి ఓటేస్తే రాష్ట్రం పరిస్థితి ఏంటోనని ఆలోచిస్తేనే సర్వత్రా వణుకిపోతున్నారు. అధికారమే లక్ష్యంగా గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి అనేకమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అవినీతి, అరాచకం, విధ్వంసం, కబ్జాలు, దోపిడీలతో ప్రజల జీవితాలను భ్రష్టుపట్టించారు. అస్తుల కల్పన గురించిన కనీస ఆలోచన కూడా లేకుండా రూ.13 లక్షల కోట్ల అప్పుల మూటను ప్రజల నెత్తిన గుదిబండలాగా తగిలించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డికే సొంతం అయ్యింది. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై .10 లక్షల రూపాయల భారం మోపాడు. అమ్మఒడికి .10 వేలు ఇచ్చి నాన్న బుడ్డీలో . లక్ష కొట్టేస్తున్నారు. విషపూరిత మద్యం పాపి 35 లక్షల మంది పేదల్ని జబ్బుపాలు చేశాడు. అందులో 30 వేల మంది ప్రాణాలు తీశాడు. వారి భార్యల మాంగళ్యాలు మంటగలిపాడు. అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు, చంద్రన్నబీమా, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, విదేశీ విద్య, ఆదరణ లాంటి 100కి పైగా టీడీపీ అమలు చేసిన సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశాడు. ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీల సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించాడు.మధ్య నిషేధం దేశాకి ఓట్లు అడుతా, కరెంటు ఛార్జీలు తగ్గిస్తా, 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా, 25 లక్ష ఇళ్లు నిర్మిస్తా, టిడ్కో ఇళ్లకు రుణాలు రద్దు, లీటరు పాలకు రూ.4 బోనస్, అంగన్వాడీ, ఆశా, హోంగార్డులకు తెలంగాణా కంటే.1000 అధనంగా ఇస్తా, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో పీఆర్సీ, డీఏ అమలు, సీపీఎస్ రద్దు చేస్తానన్న హామీలపై జగన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పాడు. పాదయాత్ర, మేనిఫెస్టోలో 730 హామీలిచ్చి అందులో 85% అమలు చేయలేదు. పైగా 99శాతం హామీలు అమలు చేశానని పదేపదే అబద్దాలు చెబుతూ ప్రజల్ని మోసం చేస్తున్నాడు.2014-19 మధ్య టీడీపీ పాలనలో నిరుద్యోగ రేటు 4శాతం ఉంటే, జగన్ రెడ్డి 24 శాతానికి పెంచి నిరుద్యోగితలో దేశంలోనే ఏపీని అగ్రస్థానానికి చేర్చాడు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చోడవరం జనసేన పార్టీ ఇన్చార్జి పీవీఎన్ ఎన్ రాజు, రాష్ట్ర కార్యదర్శి కొట్టి బాలాజి, రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ జిల్లా యువత ఉపాధ్యక్షుడు క్రిరామూర్తి మరియు జనసేన నాయకులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చికెన్ అమ్మకాలు బంద్..

రాంచి: దేశ వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో బర్డ్ ఫ్లూ కేసులు కలకలం సృష్టిస్తున్నాయి. వదిలిపోయిందన్ని ఈ వైరస్ రక్కసి మళ్లీ జన సంచారంలోకి రావడంతో ప్రజలు అందోళన చెందుతున్నారు. తాజాగా జార్ఖండ్‌లో సైతం బర్డ్ ఫ్లూ కేసులు విజృంభించాయి. రాష్ట్ర రాజధాని రాంచీలోనే అత్యధికంగా కేసులు నమోదుకావడంతో ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించింది.

హెహ్వార్ ప్రాంతంలోని రీజనల్ పౌల్ట్రీ ఫామ్‌లో 2,196 పక్షులతో పాటు 1,745 కోళ్ల మృత్యువాతపడ్డాయి. అనుమానిత 1,697 గుడ్లను అధికారులు పగలగొట్టారు. భోపాల్‌లోని ఓ ల్యాబొరేటరీలో కోళ్ల నమూనాలను పరీక్షించగా విషయం వెలుగులోకి వచ్చింది. ఏవియన్ ఇన్ఫ్లుఎంజా H5N1 నమూనాలో వైరస్ నిర్ధారణ అయింది.

ఈ వైరస్ వల్ల పక్షులు బర్డ్ ఫ్లూ బారిన పడతాయి. దీంతో క్రమంగా ఆహారోత్పాదనకి గురై మృతి చెందుతాయి. వైరస్ వేరే జీవులకు కూడా వ్యాపించే అవకాశం ఉంది. వ్యాధి సోకిన కోళ్లను తింటే ప్రాణాలకే ప్రమాదం. బర్డ్ ఫ్లూ కేసులు బయట పడగానే జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఇన్ఫెక్షన్ నిర్ధారణ అయిన ప్రాంతం నుంచి కిలోమీటరు పరిధిలో కోళ్ల, వాటికి సంబంధించిన ఉత్పత్తులు, గుడ్ల కొనుగోలు, అమ్మకం, రవాణాపై తక్షణమే నిషేధం విధించారు.

తదుపరి ఆదేశాలిచ్చే వరకు ప్రభావిత ప్రాంతాల్లో నిషేధం అమల్లో ఉంటుందని అధికారులు తెలిపారు. రాంచీ డిప్యూటీ కమిషనర్ రాహుల్ కుమార్ నిత్తా ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి బృందంలో వెటర్నరీ అధికారులు, సిబ్బందిని నియమించారు.

వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ అధికారులను అదేశించింది. పౌల్ట్రీ ఫామ్‌లోని మిగిలిన కోళ్లను చంపి, పారవేసి ఆపై వైరస్ సోకిన ప్రాంతాన్ని క్రిమిసంహారక మందులతో శుభ్రం చేయాలని సూచించింది.

వ్యాప్తి చెందే ప్రదేశం చుట్టూ ఒక కి.మీ వ్యాసార్ధాన్ని ఇన్‌ఫెక్షన్ ఉన్న ప్రాంతంగా గుర్తించాలని, దాని చుట్టూ పది కి.మీ వ్యాసార్ధాన్ని నిఘా జోన్‌గా గుర్తించాలని అధికారులకు సూచించారు. అయితే వ్యాధి వ్యాపించిన పౌల్ట్రీ ఫామ్‌కి 3 నెలల క్రితమే అనుమతులు లభించినట్లు అధికారులు తెలిపారు. ఏవైనా పక్షులు అనుమానాస్పదంగా మృతి చెంది ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని పశుసంవర్ధక శాఖ ప్రజలకు సూచించింది.

లక్షణాలివే..

బర్డ్ ఫ్లూ అనేది వైరల్ ఇన్ఫెక్షన్. ప్రధానంగా పక్షులను ప్రభావితం చేస్తుంది. కానీ అప్పుడప్పుడు మనుషులకు, ఇతర జంతువులపై తీవ్రంగా ప్రభావం చూపిస్తుంది. ఇది అడవి పక్షులలో సహజంగా సంభవించే ఇన్ఫ్లుఎంజా వైరస్ వల్ల వస్తుంది. వైరస్ సోకిన పక్షులు లేదా వాటి విసర్జనలతో ప్రత్యక్ష సంబంధం ఉన్న మనుషులకు ఇది వ్యాపిస్తుంది.

వైరస్ సోకితే తేలికపాటి శ్వాసకోశ సమస్యలు మొదలుకొని న్యుమోనియాకు దారితీస్తుంది. తీవ్రత పెరిగితే రోగి మరణించే అవకాశం ఉంది. సోకిన వారికి జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, కండరాల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. లక్షణాలను ముందుగా గుర్తించి వైద్యుడిని సంప్రదించి.. చికిత్స తీసుకుంటే వ్యాధి నుంచి బయటపడొచ్చు.

జేఈఈ మెయిన్ 2024లో మరోసారి సత్తా చాటిన వేదాంతు విద్యార్థులు

భారతదేశం, (విశాఖ సమాచారం): జేఈఈ పరీక్ష ఫలితాల్లో మరియు ట్యూటరింగ్ రంగంలో అగ్రగామిగా ఉన్న సంస్థ అనగానే మన అందరికి గుర్తుకు వచ్చేది వేదాంతు. ఇప్పటికే ఎంతోమంది విద్యార్థుల్ని ఐఐటీయన్లుగా తీర్చిదిద్దిన ఘనత వేదాంతుది.తాజాగా వచ్చిన జేఈఈ అడ్వాన్స్ డ్ పరీక్ష ఫలితాల్లో 1,698 మంది తమ విద్యార్థుల అర్హత సాధించారని ప్రకటించింది వేదాంతు. తమ విద్యార్థులలో 210 మంది 99 పర్సంటైల్ కంటే ఎక్కువ స్కోర్ చేశారని, 641 మంది 97 కంటే ఎక్కువ పర్సంటైల్ స్కోర్ చేశారని ప్రకటించింది వేదాంతు.

ఇక వేదాంతులో శిక్షణ పొంది జేఈఈ పరీక్షలో టాప్ స్కోరర్ గా నిలిచారు ప్రణవానంద్ సాజ్. సాజ్ జేఈఈ మెయిన్ 2024లో 31వ ర్యాంకుతో ఓవర్ఏల్ టాపర్‌గా గుర్తింపు పొందారు. అంతేకాకుండా, ముగ్గురు వేదాంతు విద్యార్థులు టాప్ 500లో ఉన్నారు. మరోవైపు టాప్ 1000 మందిలో ఆరుగురు వేదాంతు విద్యార్థులు ఆలిండియా టాప్ ర్యాంకర్లుగా ఉన్నారు. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులలో 100 పర్సంటైల్ సాధించిన వారిలో 27 మంది వేదాంతు విద్యార్థులు ఉన్నారు.

గతేడాది బెంగుళూరులో స్థాపించబడిన వేదాంతు అతి తక్కువ కాలంలోనే అద్భుతమైన విజయాలను అందుకుంది. ఈ కేంద్రంలో 80% మంది విద్యార్థులు ఈ ఏడాది జేఈఈ అడ్వాన్స్ డ్‌కు అర్హత సాధించారు. ఈ విజయానికి కారణం ఈ కేంద్రంలో అమలు చేసే వ్యక్తిగతీకరించిన

కోచింగ్ పద్ధతులే.

ఒక దశాబ్దం పాటు ఎప్పటికప్పుడు మారుతున్న సరికొత్త సాంకేతిక అవిష్కరణల ద్వారా, ప్రత్యక్షంగా హాజరయ్యే తరగతి గదులలో విద్యార్థులకు బోధనను అందించింది వేదాంతు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. అధునాతన ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా తగిన అభ్యాస అనుభవాలను అందిస్తుంది. మాస్టర్ టీచర్లు, సందేహ నివృణులు మరియు విద్య సంబారాలు ప్రతి విద్యార్థికి వ్యక్తిగతీకరించిన శ్రద్ధను అందిస్తున్నారు. అంతేకాకుండా అందరికీ అర్థం అయ్యే విధంగా సరికొత్త బోధన పద్ధతులను ఇక్కడ అవలంభిస్తారు. వేదాంతు యొక్క టెక్నికల్ మౌలిక సదుపాయాల ద్వారా విద్యార్థులు తమ ఇళ్ల నుంచే పాఠాలు నేర్చుకునేందుకు అవకాశం ఏర్పడింది.

ఆడారి ఆనంద్ విజయం పశ్చిమలో అవసరం : ఆడారి మాలతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ విజయం అత్యంత అవసరమని ఆడారి సతీమణి ఆడారి మాలతి అన్నారు. అలాగే ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ రాణి కి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పదేళ్లు వెనకబడిన నియోజకవర్గాన్ని గత రెండున్నరేళ్లలో ?265 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. 92వ వార్డు ఆఫీసియల్ ప్రాంతంలో వార్డ్ కార్పొరేటర్ జీవిఎంసీకి అప్పన్ సభ్యులు బెహరా భాస్కరరావు, అధ్యక్షులు గొర్లెఅప్పలస్వామి నాయుడు ఆధ్వర్యంలో ఆమె విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణి చేసిన ఆమె, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. వార్డులో ప్రచారం చేస్తున్న ఆమెకు ప్రజల నుంచి నీరాజనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనతి కాలంలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. విద్య, వైద్యానికి సంబందించి అనేక మందికి ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. ఆడారి ఆనంద్ కి ఒక్క అవకాశం ఇచ్చి నియోజకవర్గం అభివృద్ధిని కొరుకోవాలని సూచించారు. అభివృద్ధిని చూసి ఓటు వెయ్యాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని, మరోసారి వైసీపీ ప్రభుత్వం రావాలంటే వైసీపీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

పశ్చిమ ప్రజల మూపు - ఆడారి వైపు

మారుతున్న సమీకరణాలు
మారు కోరుంటున్న ఓటరు
జన నేత ఆనంద్ కే మద్దతు అంటున్న పశ్చిమ వాసులు

పశ్చిమ నియోజకవర్గంలో రోజు రోజుకీ ఆడారి కి క్రేజ్ పెరుగుతోంది. ఆయన వైపే అందరి చూపులు కనిపిస్తున్నాయి. ఆడారితోనే అభివృద్ధి కనిపిస్తుందని నమ్ముతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఎన్నికల సమయం దగ్గరపడుతున్న వేపథ్యంలో ఓటరు నాడి వైసీపీ కి అనుకూలంగా మారుతోంది. ఆనంద్ కుమార్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రజల్లో సానుకూలత పెంచు తోంది. రోజు రోజుకీ రాజకీయ సమీకరణాలు మారుతున్న పశ్చిమ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. జన నేతకే మద్దతు పలుకుతున్నారు. ఆడారి ప్రచారంలో ఎటు చూసినా, జన సందోహమే. జనం బ్రహ్మరథం పడుతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఆనంద్ కి పశ్చిమలో అభిమానం పెరిగిందని చెప్పవచ్చు. గత రెండున్నరేళ్ల గా ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న తీరు ప్రజల్లో అనుకూలతను పెంచింది.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కేసులో హై కోర్టు స్టేటస్ కో ఆర్డర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు జారీ చేసింది అని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు, విశాఖ పట్టం ఎం పి, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కే ఏ పాల్ వెల్లడించారు. ఆయన శుక్రవారం ఆశిల మెట్టలో గల తన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని గుర్తు చేశారు. మొత్తం 32 మంది బలిదానంతో ప్లాంట్ వచ్చింది అని తెలిపారు. మీడియా ప్రార్థన, ప్రజలు మద్దతు వల్లనే ప్లాంట్ అమ్మకం అడ్డుకున్నాను అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకుంటూ స్టే తెచ్చి బాబు, జగన్, పవన్ కు తన సత్తా చూపించాను. ఈ కేసు కోసం హై కోర్టు లో 60 సార్లు హాజరు అయ్యాను. బీజేపీ, ప్రధాని మోడీకి ఖబడ్దార్ అని నవాల్ చేశారు. గంగ వరం పోర్టు కారు చవగ్గా ఇవ్వేసారు. పోర్టు కమిటీలో నలుగురు ఉద్యోగులు అమ్ముడు పోయారు అని ఆరోపించారు. టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు ప్రైవేటీకరణ ఆపాను అని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. ఈ కేసులో స్టే క్రెడిట్ కోసం నాయకులు వస్తున్నారు. కొందరు క్రైస్తవ నాయకులు వైసీపీ ఎంపి అభ్యర్థి బొత్స జాన్సికి అమ్ముడు పోయారు. తనను విశాఖ ఏం పిగా గెలిపిస్తే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకుంటాను. ప్లాంట్ అనుబంధ కంపేనీల ద్వారా పది లక్షల ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. విశాఖను ఏడాది లో వాషింగ్టన్ మాదిరిగా అభివృద్ధి చేస్తాను అన్నారు. ఒక దశలో ఆర్థర్ టీడీపీ డిస్ట్రిస్ చేయించారు అని ఆందోళన వ్యక్తం చేసారు. టీడీపీ విశాఖ ఎం పీ అభ్యర్థి భరత్ డ్రగ్స్ కేసులో ఇరుక్కున్నారు అని ఆరోపించారు. హై కోర్టు కేసు జూన్ 19 న తదుపరి విచారణ జరుగుతుంది. అదాని మోడీ బినామీ అని అభివర్ణించారు.

తన లాయర్ అమ్ముడు పోవడం వల్లనే స్వయంగా తన కేసు తానే వాదించుకున్నాను అని తెలిపారు.

మీడియా సమావేశంలో పార్టీ నాయకులు నమన్వయ కర్త రవికుమార్, కోఆర్డికారి జ్యోతి సుభాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జోగారావుకు తిరుగులేని విజయం

పార్వతీపురం, (విశాఖ సమాచారం): పార్వతీపురం మండలం లచ్చరాజుపేట గ్రామానికి చెందిన ప్రజానీకమందరు కూడా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు ని ఆశీర్వదించడం జరిగినది.ఆయన అంటివలన గ్రామానికి ఎన్నికల ప్రచారం కొరకు వెళుతుండగా ఆయన్ను మానిన లచ్చరాజుపేట గ్రామం ప్రజలు అంతా రొడ్డపైకి రాగా తన కారును ఆపి ప్రజలను కలుసుకుని వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని అందరూ కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మన ప్రియతమ నాయకులు వైసీపీ జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి గా గెలిపించుకునేందుకు మద్దతు ఇచ్చి అందగా నిలవాలని ప్రజలను అభ్యర్థించారు.

విశాఖను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాల్సి వుంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత చైతన్య యువజన పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మురపాల బాలాజీ యాదవ్ ఆధ్వర్యంలో భారత చైతన్య యువజన పార్టీ మేనిఫెస్టో విడుదల చేసారు. విశాఖ అభివృద్ధి లో పార్టీ ఎజెండా మీద శుక్రవారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో వివరించారు.

ప్రస్తుత రాజకీయాలు ఎన్నికల దృష్ట్యా, అందరికీ మేలు కలిగే విధంగా భావి తరాలకు మంచి భవిష్యత ని ఇచ్చే నాయకత్వం కోసం తమ ప్రణాళికను ఆయన తెలిపారు. బోడే రామచంద్ర యాదవ్ ఈ జాతీయ పార్టీ స్థాపించారు అని గుర్తు చేశారు. తాను సాధారణ వైద్యునిగా 12 ఏళ్లుగా విశాఖ, ఎస్ కోట లో పని చేసాను. ఏ రాజకీయ పార్టీ స్థానికులకు టికెట్ ఇవ్వడం లేదు. విశాఖ ఎం పీ అభ్యర్థి ఖర్చు 100 నుండి 200 కోట్లు బడ్జెట్ దాతిపోతోంది.

స్థానికేతరులకు టికెట్ ఇస్తున్నారు. గెలిచాక వ్యాపారాలు చేసుకుని వెళు న్నారు. జీరో బడ్జెట్ పాలిటిక్స్ నినాదంతో విశాఖ అభివృద్ధికి దూరంగా వుండి పోయింది. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారు. డబ్బు చుట్టూ రాజకీయం తిరుగుతుంది. ఎన్నో ఏళ్లుగా పారిశ్రామిక వేత్తలే పోటీ చేస్తున్నారు. తమ పార్టీ విజయ వాడలో జాబ్ మేళా ద్వారా ఐదు వేల మందికి ఉపాధి కల్పించారు. విశాఖ లో కేజీహచ్ , విమ్స్ అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాల్సి ఉంది.

విఎంఆర్‌డిఎ పరిధిలో వున్న విశాఖ అభివృద్ధికి ఎంతో అవకాశం వింది. యువత స్వచ్ఛ రాజకీయాలు కోసం ముందుకు రావాలి అని కోరారు. చెరకు రైతు పార్టీ గుర్తు అని తెలిపారు. తమ పార్టీకి బడుగు బలహీనర్గాలు మద్దతు ఇవ్వాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకం అన్నారు. విశాఖ లో రైల్వే జోన్ ఐటీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం అని స్పష్టం చేశారు.

విశాఖ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎడ్ల వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ, అగ్ర వర్ణాల వారు మాత్రమే పాలిస్తున్నారు అని విచారం వ్యక్తం చేశారు.

మీడియా సమావేశంలో పార్టీ నాయకులు సాయి కృష్ణ (ఎన్ ఎస్ కే), బీ.సాయి కిరణ్, మైదానం రమణమ్మ, ఎస్ కోట నియోజక వర్గం నేత అపర్ణా దేవి, నమ్మి కార్తీక్, పాల్గొన్నారు.

సీఎం రమేష్ ను సత్కరించిన అఖిల గాండ్ల తెలి కుల సంక్షేమ సంఘం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం, 24 మండలాల ప్రతినిధులు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం శనివారం గవరపాలెం వివిధ రైతు భారతి కల్యాణ మండపం లో ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా. ఉమ్మడి కూటమి పార్లమెంట్ సభ్యులు రమేష్ పాల్గొన్నారు.

ఆయనను సంఘం తరఫున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా పలువురు యువకులు బిజెపిలో చేరారు.సీఎం రమేష్ కి సంఘం ప్రతినిధులు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి పార్ల మెంట్ అభ్యర్థి సీఎం రమేష్ మాట్లాడుతూ. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సంఘ సమస్యలన్నీ పరిష్కరిస్తానని, నిజంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు, జిల్లాలో ఉన్న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు, తనను కూడా కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. నన్ను గెలిపిస్తే అనకాపల్లి పార్లమెంటును అభివృద్ధి చేస్తామని, మీ పిల్లలకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని ఆయన తెలియజేశారు. ఆయను సంఘం తరఫున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు, టిడిపి పట్టణం అధ్యక్షులు డాక్టర్ కేకేవి నారాయణరావు, సంఘం గౌరవ అధ్య క్షులు రాజవూడి కోటేశ్వరరావు, యెల్లేటి కరుణాకర నాయుడు, అధ్యక్షులు గండేపల్లి వెంకట్రావు, కోశాధికారి కొమ్మనాపల్లి వాసుదేవరావు. సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా డ్రై డే ను పాటించాలి

పార్వతీపురం/కొమరాడ, (విశాఖ సమాచారమ్): డ్రైడే పాటించి జ్వరాలు,వ్యాదులు ప్రబలకుండా అదుపులో ఉంచవచ్చని జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. అర్తాం గ్రామంలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు.ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు పరిశీంచి,దోమల లార్వా గుర్తించిన వాటిని పారబోయించారు.ఇళ్ళల్లో ఫ్రిజ్ వెనుక భాగంలో ట్రే లలో నిల్వ ఉన్న నీటిలో లార్వా గుర్తించి స్థానికులకు వాటి గురించి అవగాహన కల్పిస్తూ లార్వా దోమలుగా వృద్ధి చెంది మలేరియా,డెంగ్యూ తదితర జ్వరాలకు ఇవి కారణమవుతాయని వారానికి ఒకసారైనా శుభ్రం చేయాలని,అదే విధంగా ఇంటి పరిసరాల్లో,కాల్వల్లో చెత్తాచెదారం వేయరాదని,నీరు ఎక్కువ కాలం నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు.డ్రైడే వివరాలు విసిహెచ్ యాప్ లో నమోదు చేయాలన్నారు.అనంతరం గ్రామంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ను తనిఖీ చేసి జ్వర లక్షణాలున్న వారికి నిర్ధారణ పరీక్షలు జరపాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, పిహెచ్ఎన్ విజయకుమారి,వైద్య సిబ్బంది రామకృష్ణ,శ్రావణి,నరేంద్ర ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల చూపు కూటమి వైపు ....?

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజక వర్గంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారిపోతున్నాయి. నియోజక వర్గంలో బలమైన ఓటు బ్యాంకు కలిగి వున్న ప్రముఖ నిర్మాత, వైసిపి సీనియర్ నేత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుత రావు ను తూర్పు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వీ వీ సత్యనారాయణ ఎన్నికల సమయంలో కలుపుకుని వెళ్లకుండా పక్కన పెట్టడం తీవ్ర దుమారం రేపుతోంది. ఇటీవలే ఆరిలోవలో వైసిపి కార్యకర్త, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ వలంటీర్ అయిన అమర్ హత్య కేసులో నిందితులు వైసిపి కావడంతో ఎన్నికల సమయంలో వైసిపి కి మైనస్ గా మారింది. అచ్యుత రావు మాత్రం హత్య కేసులో నిందితులు ఏ పార్టీ వారయినప్పటికి కటినంగా శిక్షించాలి అని కోరడం అమర్ కుటుంబానికి ఎంతో ధైర్యం ఇచ్చింది. బలమైన సామాజిక వర్గం, సకల కళా కారులు సంఘానికి గౌరవాధ్యక్షుడు కావడం, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేసిన కంచర్ల అచ్యుత రావు ను పక్కన బెడితే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి ఎం వీ వీ సత్యనారాయణ గెలుపు అవకాశాలకు గండి కొడుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. గతంలో ఆయనకు ప్రజా రాజ్యం పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేసి పరోక్షంగా టీడీపీ అభ్యర్థి వెలగ పూడి రామ కృష్ణ బాబు విజయానికి దోహద పడ్డారు అని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. కొన్ని రోజులుగా వైసిపి అభ్యర్థి కంచర్ల అచ్యుత రావు ను ఎన్నికల వేల పక్కన పెట్టడం కంచర్ల వర్గాన్ని తీవ్రంగా కలిచి వేస్తుంది. తూర్పులో బలమైన ఓటు బ్యాంకు కలిగి వున్న కంచర్ల అచ్యుత రావు వైసీపీలో చేరడంతో కంచర్ల యువ సేన, ఇక్కడి కళాకారులు కూడా వైసిపి కి అండగా నిలుస్తున్నారు. కానీ, మారిన రాజకీయ సమీకరణాలు కారణంగా అచ్యుత రావు కూటమి వైపు చూస్తున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇదే జరిగితే టీడీపీ హ్యాట్రిక్ ఎమ్మెల్యే వెలగ పూడి రామ కృష్ణ బాబు మరోసారి విజయం సాధించడం ఖాయం అని అంటున్నారు. అలాగే, ఆయనను పక్కన బెడితే వైసిపి అభ్యర్థి ఎం వీ వీ భారీ మూల్యం చెల్లించక తప్పదు అని పలువురు విమర్శిస్తున్నారు. తూర్పులో వైసిపి జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి కానుక ఇద్దామని కృత నిశ్చయం తో వున్న కంచర్ల అచ్యుత రావు వంటి నేతలు ఇప్పుడు వైసిపి కి ఎంతయినా అవసరం అన్నది నిర్వివాదాంశం. అలాగే, ఆయన్ను ఒక వేళ కూటమి గాని అక్కున చేర్చుకుంటే జిల్లాలో మిగిలిన నియోజక వర్గంలలో కూడా ఆయన సామాజిక వర్గం ఓటు బ్యాంకు, కళాకారులు కూడా కూటమి అభ్యర్థులను గెలిపించడం ఖాయం అని చెప్పక తప్పదు.

బ్రాహ్మణ, క్రైస్తవ, సంఘాలతో పాటుగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల వలసదారులు ఓట్లు తో పాటు ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అందుకున్న వారు విశాఖ జిల్లా వ్యాప్తంగా లక్షల్లో వున్నారు. ఈ ఓట్లు కూడా వైసిపి కి గండి పడే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది.

ఇప్పటికైనా వైసిపి అధిష్ఠాన వర్గం పెద్దలు స్పందించి కంచర్ల అచ్యుత రావు ను పార్టీలో సముచితంగా గౌరవించాల్సిన అవసరం ఎంతయినా ఉంది అని పలువురు భావిస్తున్నారు.

కూటమి ప్రభుత్వం ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : గంటా

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): 5ఏళ్ల కాలం లో వైసీపీ ప్రభుత్వం చేయలేని రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యపడుతుందని భీమిలీ నియోజక వర్గ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా శుక్రవారం ఆయన జీవీఎంసీ భీమిలి జోన్ 4 వ డివిజన్ కాపులుప్పాడ, చేపలుప్పాడ, మంగమారిపేట, కొత్తవలస, జె వి అగ్రహారం, నిడిగట్టు, నేరెళ్లవలస, కె నగరపాలెం, సోమన్న పాలెం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ముందుగా కాపులుప్పాడ ఆంజనేయ స్వామి దేవాలయం లో ఆయన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల నడుమ మండుటెండను సైతం లెక్క చేయకుండా గంటా శ్రీనివాసరావు ప్రచారం రథం లో ర్యాలీగా గ్రామాల్లో తిరిగారు.ప్రజలు ఆయనకు బ్రహ్మ రథం పడుతూ జై గంటా, జై జై గంటా అని నినాదాలు చేసారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూరానున్న ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మక మైనవని అన్నారు. గతం లో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా కూటమి నాయకులు దృష్టి సారించాలని కోరారు.5ఏళ్ల పాలన లో రాష్ట్రం లో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిలేదని ఆరోపించారు. అదే కూటమి ప్రభుత్వం వస్తే రాష్ట్రం లో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలుమెరుగు పడడం, సంపద సృష్టించి తద్వారా పరిశ్రమలు స్థాపన, ఇతర అభివృద్ధి కార్యక్రమం లు జరుగుతాయని ఆయన అన్నారు. ప్రజల భవిష్యత్ బాగుపడాలంటే కూటమి అభ్యర్థులకు ఓటు వేసి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి గా చేయాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు, టీడీపీ జనసేన, బీజేపీ లకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మూలజంపలో విజయ్ కుమార్ కు వృద్ధురాలి దీవెన

ఎమ్మెల్యేగా దుర్గమ్మ పండుగకి రావాలి విజయ బాబు

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): ఎన్డీయే కూటమి యలమంచిలి నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ కి మండల వ్యాప్తంగా అపూర్వ ఆదరణ లభిస్తోంది. శు క్రవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో గల మూల జంప గ్రామంలో ప్రచారం చేస్తున్న ఆయన ఒక వృద్ధురాలి వద్దకు వెళ్లి అవ్వా ఎలా ఉన్నావు ఈసారి నీ మన వడికి ఓటేసే అవకాశం వచ్చిందనగా తక్షణమే వృద్ధురాలు మాట్లాడుతూ విజయ బాబు 10 సంవత్సరాల నుంచి నీ కష్టం చూస్తున్నా మా ఊరులో ప్రతీ కష్టానికి నువ్వు వస్తున్నావ్ తోడుగా నిలుస్తున్నావ్ ఈసారి నీకు మా ఊరు ప్రజలందరి ఆశీస్సులు ఉంటాయి. మా ఓట్లు ఈసారి నీకే...తప్పకుండా విజయం సాధిస్తావు విజయ బాబు అంటూ ఈసారి ఎన్నికల్లో విజయం సాధించి ఎమ్మెల్యేగా మా ఊరి దుర్గమ్మవారి పండుగకు రావాలి అంటూ ఆప్యాయంగా తన ఆశీస్సులు అందించింది.విజయ్ కుమార్ వృద్ధు రాలితో మాట్లాడుతూ అవ్వా ఖచ్చితంగా ఎమ్మెల్యేగా గెలుపొంది మీ ఇంటికి వచ్చి కలుస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ,జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కూటమి నే గెలిపించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో నెలకొని ఉన్న పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి జగన్మోహన్ రెడ్డిని ఓడించి టీడీపీ జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి సుబ్బరాయన్ అన్నారు. డాబా గార్డెన్స్, ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగన్ అధికారంలోకి వచ్చాక 1న రావలసిన పెన్షన్ 18, 20వ తేదీకి గాని రావడం లేదనితెలిపారు. నాలుగున్నర ఏళ్లుగా పిఆర్సి రాకుండా చేశారని, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎప్పుడు ఇలాగ జరగలేద న్నారు. గతంలో ముఖ్య మంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు పెన్షనర్లకు 10 శాతం పెంచి వాల్టర్ల పెన్షన్ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా కూడా చంద్రబాబునాయుడు 40 శాతం పిగ్మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. జగన్ మోహన్ రెడ్డిని వైఎస్సార్ కుమారుడుగా భావించామని, అయితే నాలుగున్నర ఏళ్లుగా తమకు రావలసిన బకాయిలను ఇవ్వడంలేదని మండిపడ్డారు. మెడికల్ బిల్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, హెల్త్ కార్డులను అనుమతించడం లేదని తెలిపారు. పవిత్ర ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద డ్యూటీ వేసి అప్రతిష్టం చేశారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రౌడీయిజం పెరిగిపోయి, గంజాయికి అడ్డాగా మారిపోయిందని, పర్యావరణాన్ని కాపాడడం లేదని, రుషికొండను బోడి గుండు చేశారన్నారు. 72శాతం పోలవరం ప్రాజెక్టుని చంద్రబాబు పూర్తి చేశారని, తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అలాగే 70 శాతం పూర్తి చేసిన అమరావతి రాజధాని భవనాలను శిధిలావస్థకు చేర్చారన్నారు. యువత భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందన్నారు. 32 వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రం బాగుపడాలన్న, యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు, గంజాయి నుండి రాష్ట్రాన్ని విముక్తి చేయాలన్న సమర్థుడైన చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని స్పష్టం చేశారు. ఉన్నత చదువులు చదివిన వాలంటీర్లకు ఐదువేల రూపాయల జీతాలు ఇచ్చి వెట్టిచాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. వాలంటీర్లకు రూ.5వేల వేతనాన్ని 10,000 వేతనంగా పెంచుతామని చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర, విశాఖ ప్రజలు టిడిపి కూటమని గెలిపించాలని కోరారు. సమావేశంలో పెన్షనర్స్ పార్టీ జనరల్ సెక్రెటరీ పెద్దన్న గౌడ్, సెక్రటరీ పీఎస్ఎన్ మూర్తి, కోశాధికారి టి నాగభూషణం, జాయింట్ సెక్రెటరీ కె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676